నమస్తే తెలంగాణ

వరంగల్

రూరల్

వాతావరణం
గరిష్ఠం 31°
కనిష్ఠం 14

బుధవారం 03, జనవరి 2018 ntnews.com ntwglrl.com పేజీలు : 16

వరంగల్ రూరల్ జిల్లాకు తొలి కలెక్టర్‌గా విధులు నిర్వర్తించి డిసెంబర్ 16న బదిలీపై వెళ్లిన ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను మంగళవారం జిల్లా అధికారులు ఘనంగా సన్మానించారు. జిల్లా అభివృద్ధికి సహకరించిన అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



16



భూ ఘనులు..!

- సర్కారు భూములను తమ భూములుగా చూపినఘనాపాఠీలు
- రికార్డులు మార్చకుండానే రుణాలు
- రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనలో వాస్తవాలు వెలుగులోకి...
- జిల్లాలో ప్రభుత్వ భూములు మొత్తం 85,812 ఎకరాలుగా గుర్తింపు..
- సర్కారు ఆస్తుల పట్టికలో జిల్లాకు 3వ స్థానం...

11

సర్కారు భూమిపై ఇన్ని రోజులపాటు లెక్కా పత్రం కరువైంది. కనీసం సమాచారం కూడా అందుబాటులో ఉండేది కాదు. గ్రామాల్లో కాస్తులో ఉన్న చాలా మంది రైతులకు పాస్ పుస్తకాలు, 1బీలో లెక్కలకు క్షేత్రస్థాయి పరిస్థితికి పూర్తి భిన్నంగా ఉంది. అయితే, భూ రికార్డుల ప్రక్షాళనతో ప్రభుత్వ భూముల లెక్క తేలింది.. జిల్లాలో ఎన్ని ఎకరాల భూమి ఉంది..? కబ్జాకు గురైన భూమి ఎంత..? ఎవరి ఆధీనంలో ఉంది..? ఇలా భూముల లెక్కలు పక్కాగా తేలాయి.. అనేక క్లిష్ట సమస్యలకు పరిష్కారం లభించింది. కొందరు వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చుకున్నారు. రికార్డుల్లో మాత్రం అదే భూమిని చూపించుకుంటూ వ్యవసాయ రుణాలు పొందుతున్నారు. మరికొందరు చెరువులు, కుంటలను కబ్జా చేసినట్లుగా రెవెన్యూ అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన తేలింది. దీంతో ఆక్రమణకు గురైన భూములను గుర్తించి తిరిగి సర్కారు ఆధీనంలోకి తీసుకున్నారు. జిల్లావ్యాప్తంగా వక్ఫ్, అసైన్డ్, అటవీ, ఎస్సారెస్పీ కాల్వలు, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ రోడ్లలో ఉన్న భూములు కలిపితే 85,812 ఎకరాలుగా తేలింది. ప్రభుత్వ ఆస్తులు అత్యధికంగా కలిగి ఉన్న జిల్లాలతో పోలిస్తే రాష్ట్రంలోనే రూరల్ జిల్లా 3వ స్థానంలో ఉంది.

– వరంగల్ రూరల్ జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ

11

జన జాగృతి.. పల్లె ప్రగతి..!



- పల్లెలను ప్రగతిబాట పట్టిస్తాం
- నిరుపేదలకు అభివృద్ధి ఫలాలు
- తెలంగాణ పాలనలో ప్రజల ముఖాల్లో చిరునవ్వు
- మహిళల ఆర్థికాభివృద్ధికి కుటీర పరిశ్రమలు
- రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది



పరకాలకు బ్లడ్‌బ్యాంకు మంజూరు

- కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ వైద్యసేవలు
- త్వరలో వందపడకల దవాఖానగా స్థాయి పెంపు
- కేసీఆర్ కిట్లతో పెరిగిన ప్రసవాల సంఖ్య
- మాతాశిశు మరణాలు తగ్గిపోయాయి
- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి -3లో

మగ్ధుంపురం పొదుపు సమితిలో చోరీ


దొంగతనం జరిగిన తీరును పరిశీలిస్తున్న ఎస్సై జగదీశ్


బీరువాలో రికార్డులను చిందర వందరగా పడవేసిన దృశ్యం

చెన్నారావుపేట, జనవరి02: మండలంలోని మగ్ధుంపురం గ్రామంలోని భారతీయ పురుషుల పొదుపు సమితిలో చోరీ జరిగిన సంఘటన మంగళవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. పొదుపు సమితి కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు రోజువారీ మాదిరిగానే సోమవారం ఉదయం విధులకు వచ్చి సాయంత్రం విధులు ముగించుకొని కార్యాలయానికి తాళం వేసి వెళ్లారు. అర్ధరాత్రి వేళలో గుర్తుతెలియని దుండగులు కార్యాలయం తాళం పగులగొట్టి లోనికి వెళ్లారు. లోపల బీరువాను కింద పడవేసి దానిని పగులగొట్టి అందులో ఉన్న రూ.2వేల నగదును అపహరించుకుపోయారు. అలాగే లోపల మరో గదిలోకి ప్రవేశించి డబ్బులు దాచుకునే లాకర్‌ను కూడా పగులగొట్టడానికి విఫలయత్నం చెందారు. కార్యాలయంలోని రికార్డులు చిందరవందరగా పడవేశారు. మంగళవారం ఉద్యోగులు విధులకు వచ్చి చూసేసరికి కార్యాలయం తాళం పగులగొట్టి రికార్డులు చిందరవందరగా పడవేసి ఉండడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై జగదీశ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. భారతీయ పురుషుల పొదుపు సమితి అధ్యక్షుడు కుమారస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎల్లూగ్గర్‌చెరువును పరిశీలించిన ఐబీ అధికారులు


సంగెం: ఎల్లూగ్గర్‌చెరువును పరిశీలిస్తున్న ఐబీ డీఈ పల్లంరాజు, ఏఈ అమర్‌నాథ్

సంగెం,జనవరి 02: సంగెం మండలంలోని ఎల్లూగ్గర్‌చెరువును ఐబీ అధికారులు మంగళవారం పరిశీలించారు. మిషన్ కాకతీయ నాల్గో విడత భాగంగా ఎల్లూగ్గర్‌చెరువు పునరుద్ధరణ పనులను చేపట్టనున్నట్లు ఐబీ డీఈ పల్లంరాజు, ఏఈ అమర్‌నాథ్ తెలిపారు. చెరువు పునరుద్ధరణ పనులు చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తున్నామని తెలిపారు. 2.7కి.మీ కట్ట వెడల్పు, జంగిల్ కటింగ్, చెరువుకు ఉన్న నాలుగు తూములను కొత్తగా నిర్మించడం, మత్తడి మరమ్మతు, పంట కాల్వలకు లైనింగ్ వేయడం వంటి పనులకు ఎస్టిమేషన్ వేశామన్నారు. వీడియో చిత్రీకరణ చేసి రూ.11కోట్ల నాలుగు లక్షలతో ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తున్నామని వారు తెలిపారు. ప్రభుత్వం నుంచి మంజూరు రాగానే పనులు ప్రారంభమవుతాయన్నారు. ఆయన వెంట ఐబీ సూపర్‌వైజర్ ముత్యాల భాను ప్రకాశ్, ఎల్లూగ్గర్‌చెరువు చైర్మన్ వడ్డి దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి యువరైతు ఆత్మహత్య


నారాయణ మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై

నల్లబెల్లి: పురుగుల మందు తాగి యువ రైతు పల్నాటి నారాయణ (38)ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని కన్నారావుపేటలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై హరికృష్ణ కథనం ప్రకారం.. నల్లబెల్లి మండలం కన్నారావుపేట గ్రామానికి చెందిన పల్నాటి నారాయణ తనకున్న సొంత పొలంలో వివిధ పంటలు పండిస్తూనే టాటాఏస్ వాహనాన్ని నడిపిస్తున్నాడు. ఈసారి పంటల సాగు విషయమై భార్యాభర్తల మధ్య గొడవ జరుగుతుంది. దీనికితోడు కూతురుకు పెళ్లి ఎలా చేయాలనే ఆలోచన, అప్పులు తీర్చే మార్గం లేకపోవడంతో మనస్థాపం చెందిన నారాయణ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య నాగరాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

ఇద్దరు గంజాయి స్మగ్లర్ల అరెస్టు

దామెర, జనవరి 02: ఇద్దరు గంజాయి స్మగ్లర్స్‌ను మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్సై మోహన్‌బాబు తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. దామెర మండలంపసరగొండ గ్రామానికి చెందిన గజ్జి ప్రకాశం(46), గజ్జి జయ(44) గ్రామశివారులోని వ్యవసాయ భూమి వద్ద అంతరపంటగా గంజాయిని పండించారు. గంజాయిని ఎండబెట్టి విక్రయించేందుకు సిద్ధపడగా.. పక్కా సమాచారంతో దాడి చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

ప్రైవేట్ దవాఖానలో ఓపీ సేవలు బంద్

నర్సంపేట,నమస్తేతెలంగాణ: నర్సంపేటలోని ప్రైవేట్ దవాఖానలో ఓపీ సేవలను మూసివేసినట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కే రాజేశ్వర్‌రావు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా మంగళవారం నర్సంపేటలో ప్రైవేట్ దవాఖానలు బంద్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సీఐ భారత వైద్యమండలిని రద్దు చేసి దాని స్థానంలో ఎన్ఎంసీ జాతీయ వైద్య కమిషన్‌ను ఏర్పాటు చేయడం వల్ల నష్టం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించిన బిల్లు లోక్‌సభలో ప్రవేశపెట్టి డాక్టర్ల పరువును తీశారని అన్నారు.

ఫ్లెక్సీ ధ్వంసం చేసిన ఇద్దరిపై కేసు

దుగ్గొండి, జనవరి02: టీఆర్ఎస్ నాయకుల ఫ్లెక్సీ ధ్వంసం చేసిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఊరడి భాస్కర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. పల్లె ప్రగతి యాత్రలో భాగంగా మండలంలోని తిమ్మంపేట గ్రామానికి రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి రావడంతో టీఆర్ఎస్ నాయకులు ఆయనకు స్వాగత ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. సోమవారం రాత్రి గ్రామానికి చెందిన తెప్ప రాజు, పాలబోయిన రాజు ధ్వంసం చేయడంతో వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి


ప్రసాద్(ఫైల్)

దుగ్గొండి: ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన మండలంలోని మహ్మదాపురం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మహ్మదాపురం గ్రామానికి చెందిన మిట్టపల్లి ప్రసాద్(20) హన్మకొండలో ద్విచక్రవాహన మెకానిక్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం మహ్మదాపురం గ్రామానికి వచ్చి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. ప్రసాద్ మంటలతో బయటకు వచ్చాడు. గమనించి స్థానికులు మంటలు చల్లార్చి చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ ప్రసాద్ మంగళవారం మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పరామర్శించారు.

కేయూ పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలు వాయిదా

జనవరి 17 నుంచి నిర్వహణ

హన్మకొండ, నమస్తేతెలంగాణ: కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని పీజీ కళాశాలలో 5 నుంచి జరుగాల్సిన మొదటి సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేసినట్లు కేయూ పరీక్షల నియంత్రాణాధికారులు ప్రొ ఎస్ మహేందర్‌రెడ్డి, ప్రొ. వీ రాంచంద్రం ప్రకటించారు. పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలను తిరిగి 17నుంచి నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కేయూలో మంగళవారం పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం నాయకులు సిలబస్ పూర్తి కాకుండానే పరీక్షలు ఎలా నిర్వహిస్తారనే వీసీ చాంబర్ ముందు నిరసన చేపట్టారు. ఈ దశంలో వీసీ ప్రొ. ఆర్ సాయన్న, రిజిస్ట్రార్ ప్రొ. పురుషోత్తం పరీక్షల నియంత్రాణాధికారులతో, డీన్, విభాగాధిపతులతో సమావేశం నిర్వహించి పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలను తిరిగి ఈ నెల 17, 19, 22, 24, 27, 29 తేదీల్లో మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు జరుగుతాయని వారు ప్రకటించారు.

5న డీఆర్‌డీఏ జాబ్ మేళా

సుబేదారి: నిరుద్యోగులకు ఉపాధి కల్పనకు 5న కలెక్టరేట్ డీఆర్‌డీఏ కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు డీఆర్‌డీవో రాము ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని బిగ్, బాస్కెట కంపెనీలో ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేయడానికి 19నుంచి 35 ఏళ్ల వయస్సు ఉన్న పురుషులు అర్హులు. ఆసక్తి ఉన్నవారు పదోతరగతి సర్టిఫికెట్ జిరాక్స్ కాపీ, పూర్తి వివరాలతో జాబ్‌మేళాకు హాజరుకావాలని కోరారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : ఈ రోజు పని ఒత్తిడి అధికంగా ఉంటుంది. మీ తోబుట్టువుల సహాయ, సహకారాలు అవసరమవుతాయి. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. మీ తొందరపాటు కారణంగా ఏదైనా వస్తువును పోగోట్టుకునే అవకాశముంది. మానసికంగా కృంగి పోకుండా ధైర్యంగా అడుగేయటం మంచిది. ఉద్యోగంలో ఉన్నతి సాధిస్తారు.

వృషభం : ఈ రోజు వృత్తిపరంగా అనుకూలంగా ఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయిదా పడుతున్న పనులు పూర్తవుతాయి. ఉద్యోగవిషయంలోవిదేశీయానానికి సంబంధించి శుభవార్త వింటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. గృహ వ్యవహారాలలో బిజీగా గడుపుతారు.

మిథునం : మీ కుటుంబ సభ్యులతో కానీ, జీవిత భాగస్వామితో కానీ వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం. అనవసర వివాదాలకు తావివ్వకండి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. ఉదర సంబంధ లేదా మూత్ర సంబంధ అనారోగ్యం కారణంగా బాధపడతారు. అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకం : మీ పై అధికారులతో కానీ, సహోద్యోగుల తో కానీ, స్నేహ పూర్వకంగా మెలగటం మంచిది. అనుకోని వివాదాలు జరిగే అవకాశముంటుంది. కోపానికి, ఆవేశానికి తావివ్వకండి. వాద వివాదాలకు దూరంగా ఉండండి. శివారాధన మేలు చేస్తుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవస ం.

సింహం : మీ జీవిత భాగస్వామితో ఆనందంగా గడుపుతారు. మీ పిల్లలు మీ ఆనందాన్ని రెట్టింపు చేస్తారు. ప్రయాణం కానీ, దేవాలయ సందర్శన కానీ చేస్తారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వ్యాపారంలో అనుకూల ఫలితాలుంటాయి.

కన్య : ఈ రోజు చాలా కాలం నుంచి వాయిదా పడుతున్న పనులు చేయటానికి అనుకూలంగా ఉంటుంది. వాటిని విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. అలాగే ఉద్యోగంలో మీ పనికి మంచి గుర్తింపు వస్తుంది. ప్రయాణాలకు సాధారణ దినం.

తుల : డబ్బు విషయంలో సామాన్యంగా ఉం టుంది. అవసరానికి తగిన డబ్బు లభించక పోవటం కానీ, పెట్టుబడుల కారణంగా నష్టపోవటం కానీ జరగవచ్చు. ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనువైన దినం కాదు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది.

వృశ్చికం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. అలాగే మీ కుటుంబ సభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. గర్వానికి, అహంకారానికి తావివ్వకండి

ధనుస్సు : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకాయిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకొనీ డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజయం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభవార్త విం టారు. అలాగే ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.

మకరం : చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అనుకోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది కేవలం తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి.. విజయం మీ స్వంతమవుతుంది. పని ఒత్తిడి కారణంగా స్వల్ప అనారోగ్యానికి గురయ్యే అవకాశముంటుంది. తగిన విశ్రాంతి తీసుకోవటం మంచిది. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.

కుంభం : ఈ రోజు దూర ప్రదేశం నుంచి ఒక శుభ వార్త వింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పై అధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణం చేసే అవకాశముంటుంది. బంధువులను కలుసుకుంటారు.

మీనం : ఈ రోజు ఆరోగ్యం విషయంలో కొంచెం శ్రద్ధ అవసరం. నేత్ర సంబంధ మైన సమస్యలు కానీ, ఎలర్జీ బారిన కానీ పడే అవకాశముంటుంది. అలాగే మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్ అవుతారు. ఆర్థిక విషయాలలో కూడా కొంత జాగ్రత్త అవసరం. డబ్బు ఎక్కువ దగ్గర పెట్టుకుని ప్రయాణం చేయకండి.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

పరకాలకు బ్లడ్ బ్యాంకు మంజూరు

- కార్పొరేట్‌కు దీటుగా సర్కార్ వైద్యసేవలు
- త్వరలో వంద పడకల దవాఖానగా స్థాయి పెంపు
- పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల సివిల్ దవాఖాన ఆవరణలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, నమస్తే తెలంగాణ: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వ దవాఖానలను కార్పొరేట్ వైద్య శాలలకు దీటుగా తీర్చిదిద్దుతూ ప్రజలకు అత్యుత్తమ సేవలు అందిస్తున్నట్లు పరకాల శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాల ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీమాంధ్ర పాలనలో పూర్తి నిర్లక్ష్యానికి గురైన వైద్య రంగానికి కేసీఆర్ అధిక బడ్జెట్‌ను కేటాయిస్తున్నారన్నారు. దీనిలో భాగంగానే ప్రభుత్వ దవాఖానల్లో వైద్యులను అందుబాటులో ఉంచడం, మందులను ఉచితంగా పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వ దవాఖానల్లో అన్నిరకాల రోగాలకు సంబంధించి శస్త్రచికిత్సలను అందించడంతోపాటు అవసరమైన మందులను కూడా ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. పరకాల నియోజకవర్గ కేంద్రంలో ముఖ్యమంత్రి ఆశీస్సులతో రూ.60 లక్షలతో బ్లడ్‌బ్యాంకును మంజూరు చేయించినట్లు చెప్పారు. ఇప్పటివరకు పరకాల ప్రాంతంలో ఎలాంటి బ్లడ్‌బ్యాంకులు లేవని, ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యను గుర్తించి యుద్ధప్రాతిపదికన మంజూరు చేయించినట్లు ధర్మారెడ్డి వివరించారు. పరకాల దవాఖాన మూడు, నాలుగు మండలాలతో పాటు మూడు జిల్లాల పరిధితో ముడిపడి ఉందన్నారు. ఈ విషయాన్ని గుర్తించి ప్రజలకు తగిన వైద్యసేవలను మరింత అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో రూ.23కోట్లతో వంద పడకల దవాఖానగా ఏర్పాటుకు ప్రతిపాదనలను పంపామన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి దీనికి ఆమోదం తెలుపుతారని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎక్కడాలేనివిధంగా సర్కార్ దవాఖానల్లో ప్రసవం పొందిన వారికి కేసీఆర్ కిట్లు, పారితోషికాన్ని అందిస్తున్నారన్నారు. శిశు మరణాలు, బాలింత మరణాలు పూర్తిగా తగ్గిపోయాయని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ ఆకుల సంజీవయ్య, జెడ్పీటీసీ పాడి కల్పనాదేవి, ఎంపీపీ నేతాని సులోచన, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొచ్చు వినయ్, నగరపంచాయతీ చైర్మెన్ మార్త రాజభద్రయ్య, కౌన్సిలర్లు జయమ్మతో పాటు టీఆర్ఎస్ నాయకులు దుబాసి వెంకటస్వామి, జైపాల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, పావుశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు

పరకాల సివిల్ దవాఖానలో ఎమ్మెల్యేతోపాటు సూపరింటెండెంట్ సంజీవయ్య, టీఆర్ఎస్ నాయకులు, వైద్యులు, సిబ్బంది నూతన సంవత్సర వేడుకలను మంగళవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా దవాఖాన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యేతో కేక్ కట్ చేయించారు.



బాధిత కుటుంబ సభ్యులకు ఎల్‌వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ప్రమాద బాధితుడిని ఆదుకున్న ఎమ్మెల్యే చల్లా

సీఎం సహాయనిధి నుంచి రూ.1.20 లక్షలు మంజూరు

సంగెం, జనవరి 02 : రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆర్థిక సమస్యలతో కోలులేని స్థితిలో ఉన్న బాధితుడిని మానవతా దృక్పథంతో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదుకున్నారు. సంగెం మండల కేంద్రానికి చెందిన గట్ల జగదీశ్వర్ వారం క్రితం ములుగు మండలం పత్తిపల్లి క్రాసింగ్ వద్ద ద్విచక్రవాహనంపై వస్తుండగా ప్రమాదానికి గురయ్యాడు. దీంతో ఆయనకు కుడికాలు విరిగి, మెదడులో రక్తం గడ్డకట్టడంతో ఊపిరితిత్తుల్లో రక్త సరఫరా నిలిచిపోయింది. దీంతో ప్రాణప్రాయ స్థితిలో ఉన్న ఆయనను నగరంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్పించారు. చికిత్సకు రూ. 4 లక్షలు అవసరమని వైద్యులు తెలిపారు. అతడు నిరుపేద కావడంతో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి సంగెం మాజీ సర్పంచ్ కందకట్ల నరహరి విషయాన్ని తెలియజేశారు. దీంతో అప్పటికప్పుడు దవాఖాన మేనేజ్‌మెంట్‌తో ఎమ్మెల్యే మాట్లాడి సీఎం సహానిధి నుంచి రూ.1.20వేలు మంజూరు చేయించారు. ఈ మేరకు మంగళవారం బాధితులకు ఎల్‌వోసీని అందజేశారు. అలాగే బాధితుడి స్నేహితులు కూడా రూ.70వేలు అందజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి బాధిత కుటుంబం, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆగపాటి రాజ్‌కుమార్, రాజు, ఉండీల మల్లికార్జున్, మునుకుంట్ల మదుకర్, గంగుల వేణు, చిట్టిమళ్ల శ్రీకాంత్, మునుకుంట్ల రాజు పాల్గొన్నారు.



కబడ్డీ విజేతలకు బహుమతులు అందజేస్తున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి

సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట,నమస్తేతెలంగాణ: మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి సూచించారు. మంగళవారం డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో నర్సంపేటలోని 17వ వార్డులో జరిగిన మహిళల క్రీడల ముగింపు సమావేశంలో పెద్ది ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నర్సంపేట నియోజకవర్గంలో పది వేల మంది మహిళలకు ఆర్థికంగా లబ్ధి చేకూర్చుతున్నామన్నారు.పట్టణ ప్రాంతాల్లో 25 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 35 శాతం సబ్సిడీపై మహిళలకు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ మేరకు మహిళల నుంచి 28 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వాటిలో ఇప్పటికే కొన్నింటికి నిధులు మంజూరు చేశామన్నారు. పల్లె ప్రగతిలో గ్రామాలకు వెళ్లిన సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున కుటీర పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వస్తున్నారన్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధి చెందితే ఈ ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలు ఆత్మగౌరవంతో బతికేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని చెప్పారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన మహిళలకు పెద్ది సుదర్శన్‌రెడ్డి బహుమతులు అందించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, టీఆర్ఎస్ నాయకులు కామగోని శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, రాయిడి రవీందర్‌రెడ్డి, దార్ల రమాదేవి, తోకల నర్సిహారెడ్డి, గోవింద్ నాయక్, గంప రాజేశ్వర్‌గౌడ్, బైరి తిరుపతిరెడ్డి, సంజీవ, మండల శ్రీనివాస్, దండు రాజు, డీఎస్ఆర్ మూర్తి, ఏసీడీపీవో సౌభాగ్యవతి, ఖాజాబీ, వసంతకుమారి, శ్రీదేవి,సుజాత తదితరులు పాల్గొన్నారు.



పెద్ది సుదర్శన్‌రెడ్డిని సన్మానిస్తున్న నిర్వాహకులు

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్యలక్ష్మి

- తల్లీబిడ్డలకు పౌష్టికాహారం
- జిల్లాలోని 908 అంగన్‌వాడీ సెంటర్లలో అమలు
- 5,200 మంది గర్భిణులు, బాలింతలు..
- 18వేల మంది చిన్నారులకు అందజేత



నంబర్‌వన్‌కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు భోజనం అందిస్తున్న కార్యకర్త

చెన్నారావుపేట, జనవరి 02 : చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్యలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి, అమలు చేస్తోంది. తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో రోజూ ఒక పూట పోషకాలతో కూడిన సంపూర్ణ భోజనం అందిస్తున్నది. అంతేకాక రోజుకో రకమైన కూరగాయలతో పాటు కోడిగుడ్డు ఇస్తున్నది.

908 అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలు

జిల్లాలో 908 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్యలక్ష్మి పథకం అమలవుతున్నది. 832 పెద్ద కేంద్రాలు, 76 మినీ కేంద్రాలు ఉండగా అందులో గర్భిణులు, బాలింతలు 5,200 మంది, 18 వేల మంది చిన్నారులు ఈ పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. చిన్నారులు రోజు ఉదయం నుంచి అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ఉంటూ పౌష్టికాహారం తీసుకుంటుండగా, గర్భిణులు, బాలింతలు మధ్యాహ్నం సమయంలో కేంద్రాలకు వెళ్లి భోజనం చేస్తున్నారు. ఈ పౌష్టికాహారంతో పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని అధికారులు చెబుతున్నారు. కొంత మంది కేంద్రానికి వచ్చి భోజనం చేయడడానికి ఇష్టపడకపోయినా వారికి అవగాహన కల్పించి కేంద్రానికి వచ్చేలా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు కృషి చేస్తున్నారు.

నాణ్యమైన పౌష్టికాహారం...

గతంలో అంగన్‌వాడీలో ఏడు నెలల నుంచి మూడేళ్ల వయసు గల చిన్నారులకు నెలకు ఎనిమిది కోడిగుడ్లు మాత్రమే ఇచ్చేవారు. కానీ, ప్రస్తుతం 16 గుడ్లు అందజేస్తున్నారు. గుడ్లతో పాటు గోధుమలు, పాలపొడి, శనగపప్పు, చక్కెర, నూనెలతో కూడిన బాలమృతం ప్యాకెట్లను కూడా ఇస్తున్నారు. మూడు నుంచి ఆరేళ్ల వయసు గల చిన్నారులకు రోజుకో గుడ్డు చొప్పున నెలకు 30 గుడ్లు ఇస్తున్నారు. గుడ్డుతో పాటు రోజూ పిల్లలకు అన్నం, పప్పు, కూరగాయలు, స్నాక్స్ లాంటివి అందజేస్తున్నారు. గర్భిణులు, బాలింతలకు గతంలో నెలకు మూడు కిలోల బియ్యం, కిలో కందిపప్పు, అరకిలో నూనె ఇచ్చేవారు. ప్రస్తుతం రోజు ఒక పూట పోషకాలతో కూడిన సంపూర్ణ భోజనం అందిస్తున్నారు.

రోజుకో రకం కూరగాయలతో భోజనం

అంగన్‌వాడీ కేంద్రాల్లో రోజుకో రకం కూరగాయలతో భోజనం అందిస్తున్నారు. రోజూ కూరగాయలతో కూడిన సాంబారు, పప్పు, ఆకుకూరలు, పెరుగుతో పాటు ఒక్కొక్కరికి 200 గ్రాముల పాలు అందిస్తున్నారు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో రోజురోజుకూ చిన్నారుల సంఖ్య పెరుగుతోంది. గర్భిణులు, బాలింతలు సైతం మధ్యాహ్నం సమయంలో తప్పనిసరిగా వచ్చి భోజనం చేస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కార్యక్రమంపై వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పౌష్టికాహారంతో తల్లీబిడ్డలకు ఆరోగ్యం



ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారంతో తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉంటారు. ఇంటి వద్ద గర్భిణులు, బాలింతలు, చిన్నారులు రోజూ గుడ్డు, ఆకుకూరలు తినడం కష్టం. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చి, నాణ్యమైన పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల తల్లితో పాటు పుట్టబోయే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

– లక్ష్మీబాయి, అంగన్‌వాడీ టీచర్, నంబర్‌వన్‌కాలనీ, చెన్నారావుపేట

పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ఆరోగ్యలక్ష్మి పథకాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టి, అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోని ప్రతీ ఒక్కరూ ఆరోగ్యవంతంగా ఉండాలి.

– పద్మావతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్

ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పిస్తున్నాం



అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చి భోజనం చేయాలని ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పిస్తున్నాం. రోజు కేంద్రానికి వచ్చే బాలింతలు, గర్భిణులకు పాలు, గుడ్లతో పాటు పౌష్టికాహారం ఇస్తున్నాం. చిన్న పిల్లలకు కూడా గుడ్లు, బాలమృతం ఇస్తున్నాం.

– బూర కేతమ్మ, అంగన్‌వాడీ ఆయా, చెన్నారావుపేట

రోజు పౌష్టికాహారం అందిస్తున్నారు



రోజు అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. పాలు, గుడ్లు, బాలమృతాన్ని విధిగా ఇస్తున్నారు. అంతేకాక పప్పు, ఆకుకూరలతో కూడిన భోజనాన్ని కూడా వండి పెడుతున్నారు. రోజు అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి వాటిని సద్వినియోగం చేసుకుంటున్నా.

– తాళ్లపెల్లి ఉమారాణి, బాలింత, చెన్నారావుపేట

నర్సంపేట

ntnews.com ntwglrl.com


చెన్నారావుపేట జెడ్పీ స్కూల్ పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్


మండల కేంద్రంలోని శ్రీసిద్ధేశ్వరస్వామి ఆలయం పక్కన..


మండల పరిషత్ కార్యాలయం ఎదుట..

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

- కంచెలు లేకుండా వేలాడుతున్న వైర్లు
- పట్టించుకోని విద్యుత్ శాఖాధికారులు
- భయాందోళనకు గురవుతున్న ప్రజలు

చెన్నారావుపేట, జనవరి 02 : మండల కేంద్రంలో ప్రధాన రహదారికిరువైపులా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. వాటి చుట్టూ కంచెలు లేకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులు ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచెలు ఏర్పాటు చేయాలని ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలకేంద్రంలోని జెడ్పీ స్కూల్ పక్కన ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు కోనాపురం-ఉప్పరపల్లికి వెళ్లే ప్రధానరహదారిలో, చెన్నారావుపేట ప్రధాన రహదారిలో, శ్రీసిద్ధేశ్వర ఆలయం పక్కన, మండలపరిషత్ కార్యాలయం పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదభరితంగా మారాయి. వాటి చుట్టూ కంచెలు లేవు. నిత్యం రద్దీగా ఉండే రోడ్లపైనే ఇవి ఉండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. వెంటనే అధికారులు స్పందించి, ఎలాంటి ప్రమాదం జరగకముందే ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచెలను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు, గ్రామస్తులు కోరుతున్నారు.

'మరుగుదొడ్డి నిర్మాణం ఆత్మగౌరవానికి ప్రతీక'

నర్సంపేట రూరల్, జనవరి02: ఇంటింటికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకొని ఆత్మగౌరవంతో బతకాలని ఎంపీడీవో రమాదేవి సూచించారు. మంగళవారం మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంతో పాటు చుట్టుపక్కల తండాల్లో జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణాలను స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆమె పరిశీలించారు. ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక చేయూతను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భాషబోయిన సాంబక్క, ఎంపీటీసీ భాషబోయిన సునిత, పంచాయతీ కార్యదర్శి వీరేశ్, భాషబోయిన రాజు, రవి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్సై కూచిపూడి జగదీశ్

విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

చెన్నారావుపేట,జనవరి02: విద్యార్థులు చదువుతో పాటు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఎస్సై కూచిపూడి జగదీశ్ సూచించారు. నర్సంపేటలోని సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ఏడు రోజుల శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని మంగళవారం లింగగిరి గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఏడు రోజుల పాటు గ్రామంలో ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీప్రసన్న, ఏపీవో జాకబ్, కళాశాల ప్రిన్సిపాల్ గోగుల ప్రభాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మల్లం సాగర్, బూడిద వెంకటేశ్వర్లు, మహ్మద్ నిజాం, పెండెం రాజేష్, కాసుల రామ్మోహన్‌చారి, కొంకాల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బుధరావుపేటలో పల్లె ప్రగతి

ఖానాపురం, జనవరి02 : మండలంలోని బుధరావుపేట, మంగళవారిపేట గ్రామాల్లో బుధవారం పెద్ది సుదర్శన్‌రెడ్డి పల్లె ప్రగతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వేములపల్లి ప్రకాశ్‌రావు తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న పల్లెప్రగతి కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని కోరారు.

11న మండల స్థాయి క్రీడోత్సవాలు

చెన్నారావుపేట, జనవరి02 : ప్రొఫెసర్ అజ్మీర సీతారాంనాయక్ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 11న మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్, షటిల్ క్రీడోత్సవాలను నిర్వహించనున్నట్లు ధారావతు జవహర్‌లాల్, శ్రీను, స్వామి, కిషన్, దేవ్‌సింగ్ మంగళవారం తెలిపారు. ఖాదర్‌పేట శివారు సూర్యపేటతండాలో పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. ఆసక్తి గల యువకులు, క్రీడాకారులు బుధవారం నుంచి 9వ తేదీ వరకు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. 10న డ్రా తీయనున్నట్లు వివరించారు. పోటీలను ఎంపీ సీతారాంనాయక్, పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రారంభిస్తారని చెప్పారు. పూర్తి వివరాలకు 97013 41276, 97014 28499 నెంబర్లలో సంప్రదించాలని వారు కోరారు.

గ్రామ పంచాయతీ రికార్డుల పరిశీలన


చెన్నారావుపేట, జనవరి 02 : మండలంలోని బోజేర్వు, ఖాదర్‌పేట గ్రామాల్లో ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ వీరేశం మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంచాయతీలకు సంబంధించిన జనరల్ ఫండ్, టీఎస్‌పీ, 14వ ఆర్థిక సంఘం నిధులు, మరుగుదొడ్ల నిర్మాణ పనులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ప్రజలు ఇంటి, నీటి పన్నులను సకాలంలో చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బండి కొంరయ్య, కిషన్, కార్యదర్శులు అశోక్, శ్రీనివాసరావు, ఆపరేటర్ రమేశ్ పాల్గొన్నారు.


మండల పరిషత్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ

కార్యాలయాల్లో నూతన సంవత్సర వేడుకలు

ఖానాపురం,జనవరి02: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం ఘనంగా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. వేడుకల్లో ఎంపీపీ రవీందర్‌రావు పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకరి, వైద్యాధికారి జుబేద్‌ఖాన్, సుమనవాణి, సిబ్బంది పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ నెక్కొండ సర్కిల్ అధ్యక్షుడిగా సత్యనారాయణ



చెన్నారావుపేట, జనవరి 02 : టీఎన్జీవోస్ నెక్కొండ సర్కిల్ అధ్యక్షుడిగా చెన్నారావుపేటకు చెందిన ఈగ సత్యనారాయణను ఎంపిక చేసినట్లు ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కోల రాజేష్‌గౌడ్, జాయింట్ సెక్రటరీ వేణు తెలిపారు. అలాగే, ఉపాధ్యక్షుడిగా చిరుతం సంపత్, కార్యదర్శిగా శ్రీనివాసప్రసాద్, కోశాధికారిగా చీర రఘుపతి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మధు, సహాయ కార్యదర్శిగా సుజాత, కార్యవర్గ సభ్యులుగా పద్మావతి, రఘు, స్మిత తదితరులను ఎన్నుకున్నట్లు వివరించారు.


టీఆర్‌ఎస్ పంతులుపల్లి గ్రామ కమిటీ ఎన్నిక


అనంతరెడ్డి అధ్యక్షుడు


నాగరాజు కార్యదర్శి

నల్లబెల్లి, జనవరి 02 : మండలంలోని పంతులుపల్లి గ్రామ టీఆర్‌ఎస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల నాయకులు కదురు రవి, ముత్యాల బాబు, ఎరుకల గోవర్ధన్, మామిండ్ల ఆదిరెడ్డి, కూస కొంరెల్లి తెలిపారు. అధ్యక్షుడిగా ఇంతల అనంతరెడ్డి, కార్యదర్శిగా కదురు నాగరాజు, ఉపాధ్యక్షుడిగా ఊరటి ఉపేందర్, కోశాధికారిగా గండెబోయిన నరేష్, సహాయ కార్యదర్శిగా ఉప్పుల నాగరాజు ఎన్నికైనట్లు పేర్కొన్నారు.

మంగళవారిపేట అధ్యక్షుడిగా కేశవులు



ఖానాపురం, జనవరి02 : మండలంలోని మంగళవారిపేట టీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడిగా మేకల కేశవులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ ఎన్నికల పరిశీలకులు వల్లెపు శ్రీనివాస్, మేడిద మల్లయ్య తెలిపారు. అలాగే, ప్రధాన కార్యదర్శిగా మాలోత్ లింగ్యానాయక్, ఉపాధ్యక్షుడిగా జలగం బాబు ఎన్నికయ్యారు. పూర్తి స్థాయి కమిటీని త్వరలో నియమించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జాటోత్ పుల్యానాయక్, దూడయ్య, మక్కా రాములు, పైండ్ల యాదగిరి, రాజు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం గ్రామ కమిటీ..

చెన్నారావుపేట,జనవరి02: మున్నూరు కాపు సంఘం ఖాదర్‌పేట గ్రామ అధ్యక్షుడిగా అరిగెల మల్లయ్యను ఎన్నుకున్నట్లు సంఘం మండల అధ్యక్షుడు కూస సుదర్శన్ మంగళవారం తెలిపారు. అలాగే, ఉపాధ్యక్షుడిగా నరిశెట్టి రాజు, ప్రధాన కార్యదర్శిగా సకినాల వేణు, డైరెక్టర్‌గా చాపల మధు, ఎలుగాల సాంబరాజు, ఏట్ల కుమారస్వామి, కూస పరమేశ్, ఎలుగాల చిన్నమల్లయ్య, రొట్టె శ్రీను, సోమయ్య, గజ్జి రాజు, రాజ్‌కుమార్ ఎన్నికయ్యారు.

గిర్నిబావి లక్కమారి కాపు సంఘం కమిటీ..

దుగ్గొండి, జనవరి02 : గిర్నిబావి లక్కమారి కాపుసంఘం గ్రామ కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా యార మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అనుముల ఆదిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా కొనకటి రాజేందర్, సహాయ కార్యదర్శిగా యార ఆదిరెడ్డి, కోశాధికారిగా పెంతల రమేష్, డైరెక్టర్లుగా అనుముల మల్లారెడ్డి, అనుముల సురేశ్ ఎన్నికయ్యారు. సంఘం పెద్దలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరూ పాటించాలి

నర్సంపేట, నమస్తేతెలంగాణ : ప్రతీ ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని 19వ వార్డు కౌన్సిలర్ మండ శ్రీనివాస్ సూచించారు. మంగళవారం నర్సంపేటలోని 19, 20 వార్డుల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ పరిసరాల్లో చెత్తాచెదారం పడేయవద్దన్నారు. తడి, పొడి చెత్త కోసం నగర పంచాయతీ ఇచ్చే డబ్బాలను ఉపయోగించాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జనలు చేయడం వల్ల ఈగలు, దోమలు పెరిగిపోయి రోగాల బారిన పడతారన్నారు. నర్సంపేటకు క్లీన్ సిటీగా గుర్తింపు వచ్చేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మేరుగు వరలక్ష్మి పాల్గొన్నారు.


దుగ్గొండి : కోలాటంతో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

దుగ్గొండి : మండలకేంద్రంలో గ్రామ కోలాట మహిళా కళాకారుల ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా పక్షోత్స వాల ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ ఆరెల్లి చందనా నరేందర్‌తోపాటు మహిళలు, అధికారులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని వందశాతం మరుగుదొడ్లు ఉన్న గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఖాజా మైనొద్దీన్, వ్యవసాయాధికారి దయాకర్ పాల్గొన్నారు.

'కార్పొరేషన్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి'

నెక్కొండ, జనవరి02 : కార్పొరేషన్ రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని, అభివృద్ధి చెందాలని ఎంపీపీ గటిక అజయ్‌కుమార్ సూచించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాల యూనిట్లను మంగళవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పథకాలు అమలు చేస్తున్నారన్నారు. మండలంలో 2016-17 సంవత్సరానికి మంజూరైన 44 ఎస్సీ కార్పొరేషన్ యూనిట్లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ సారంగం, ఎంపీడీవో సాహితీమిత్ర, ఈవోపీఆర్‌డీ శంకర్, నాయకులు వడ్డె సురేశ్, మెండె కుమారస్వామి, హరికిషన్ పాల్గొన్నారు.


నెక్కొండలో ఎస్సీ రుణాల యూనిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ

మృతుల కుటుంబాలకు పరామర్శ

మండలంలోని రెడ్లవాడ గ్రామానికి చెందిన టీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు మంద మల్లయ్య(75) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందగా ఆయన మృతదేహాన్ని ఎంపీపీ గటిక అజయ్‌కుమార్ సందర్శించి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు. అలాగే, గ్రామానికి చెందిన కావటి అండమ్మ ఇటీవల మృతిచెందగా ఆమె కుటుంబాన్ని కూడా ఎంపీపీ పరామర్శించారు. ఆయన వెంట సర్పంచ్ అన్నమనేని సంతోష్‌కుమార్, ఎంపీటీసీ జలగం విజయకృష్ణారావు, రెడ్లవాడ సొసైటీ చైర్మన్ ఆవుల చంద్రయ్య, నాయకులు దగ్గు గాంధీ, గరిదాసు వేణుగోపాల్, భద్రు ఉన్నారు.

ప్రభుత్వ దవాఖానల్లోనే మెరుగైన సేవలు

దుగ్గొండి, జనవరి02 : ప్రభుత్వ దవాఖానల్లోనే మెరుగైన సేవలు అందుతాయని పీహెచ్‌సీ వైద్యాధికారి కొంరయ్య అన్నారు. మంగళవారం మండలంలోని వెంకటాపురం గ్రామానికి మంద ప్రవళిక పురిటి నొప్పులతో పీహెచ్‌సీ రాగా వైద్యాధికారి కొంరయ్య తన సిబ్బందితో ఆమెకు సాధరణ ప్రసవం చేశారు. దీంతో ప్రవళిక బాబుకు జన్మనిచ్చింది. అనంతరం కొంరయ్య సిబ్బందితో కలిసి ఆమెకు కేసీఆర్ కిట్ అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో శ్రీనివాస్, స్టాఫ్‌నర్సు రాణి, ఏఎన్‌ఎంలు భవాని, విజయలక్ష్మి, లక్ష్మి పాల్గొన్నారు.

ఖానాపురం : మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం బుధరావుపేటకు చెందిన ఎండీ పౌజియాకు సాధారణ ప్రసవం చేసినట్లు వైద్యాధికారి విపిన్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఎంపీపీ రవీందర్‌రావు చేతుల మీదుగా కేసీఆర్ కిట్‌ను అందజేశారు. కార్యక్రమంలో సిబ్బంది ప్రేమలత, విరజ, కనకలక్ష్మి, సునీత, జ్యోతి, సుజాత, భాస్కర్, రాంప్రసాద్, వేణు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి పనులను వినియోగించుకోవాలి'

దామెర : ఉపాధిహామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని మండల ఇన్‌చార్జి ఎంపీడీవో నర్మద అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో దామెర, పులుకుర్తి, ల్యాదెళ్ల, ఒగ్లాపూర్, సింగరాజుపల్లి, కోగిల్వాయి గ్రామాల్లో చేపట్టే ఫీడర్ చానల్స్, వరద కాలువల నిర్మాణాలపై ఆమె సమీక్ష నిర్వహించారు. రైతులకు ఉపయోగపడే విధంగా వరద కాలువలను కూలీలతో చేపట్టనున్నట్లు తెలిపారు. కూలీలు పనులను సక్రమంగా వినియోగించుకుని ఆర్థికాభివృద్ధిని సాధించాలని పేర్కొన్నారు. వచ్చే వేసవి కాలంలో పూర్తి స్థాయిలో పనులను కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఏపీవో వెంకటనారాయణ, ఎఫ్ఏలు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

పరకాల, నమస్తే తెలంగాణ : పీఆర్టీయూ మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం సంఘం క్యాలెండర్‌ను అధ్యక్షుడు పలిత శ్రీహరి, ప్రధాన కార్యదర్శి మోడెం రాజేంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 2017అనుభవాలు, 2018లో చేపట్టబోయే సంఘ కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, రామన్న, రాజిరెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

'ఇన్‌చార్జి ఉద్యోగులతో ఇబ్బందులు'

ఆత్మకూరు : మండలంలో ఎంఈవో, ఏవో ఇన్‌చార్జి పోస్టులతో ఇబ్బందులు పడుతున్నామని ఎంపీపీ గోపు మల్లికార్జున్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దామెర, ఆత్మకూరు, పరకాల మూడు మండలాలకు ఒక్కరే ఎంఈవో ఉన్నారన్నారు. దీంతో పాఠశాలలపై, ఉపాధ్యాయులపై పర్యవేక్షణ కొరవడిందన్నారు. అలాగే ఆత్మకూరు, పరకాల మండలాలకు ఒకరే వ్యవసాయాధికారి ఉండడంతో రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చేవారు కరువయ్యారన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు చొరవ తీసుకుని పర్మనెంట్ అధికారులను కేటాయించాలని కోరారు.

6న పరకాల మండల సభ

పరకాల, నమస్తే తెలంగాణ : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 6వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపీపీ నేతాని సులోచన, ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగే ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు హాజరుకావాలని కోరారు. ప్రజా సమస్యలపై చర్చించడంతోపాటు 22 శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చ ఉంటుందని తెలిపారు.

4న మండల సర్వసభ్య సమావేశం

ఆత్మకూరు : మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 4వతేదీ గురువారం ఉదయం 11 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నర్మద తెలిపారు. కావున మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు సమావేశానికి హాజరు కావాలన్నారు. అధికారులు గతంలో జరిగిన పనులు, ప్రస్తుతం జరుగుతున్న పనులపై పూర్తి సమాచారంతో హాజరుకావాలని కోరారు.

టీఎన్జీవోస్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా వేణు

ఆత్మకూరు : టీఎన్జీవోస్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్‌గా పని చేస్తున్న వేణు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వేణును మంగళవారం తహసీల్దార్ డీఎస్ వెంకన్న, డీటీ ప్రవీణ్‌కుమార్, సీనియర్ సహాయకులు భద్రునాయక్, వీఆర్వోలు, వీఆర్ఏలు సన్మానించారు. అనంతరం వేణు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో టీఎన్జీవోస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.



వేణును సన్మానిస్తున్న తహసీల్దార్ వెంకన్న



ర్యాలీని ప్రారంభిస్తున్న నగర పంచాయతీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, కమిషనర్ జోనా

స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సహకరించాలి

పరకాల నగర పంచాయతీ చైర్మన్ రాజభద్రయ్య, కమిషనర్ జోనా

పరకాల, నమస్తే తెలంగాణ : స్వచ్ఛసర్వేక్షణ్‌కు ప్రజలు సహకరించాలని పరకాల నగర పంచాయతీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, కమిషనర్ జోనా అన్నారు. మంగళవారం నగర పంచాయతీ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛ తెలంగాణ సాధనలో భాగంగా పరకాల పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు 2018 స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం రూపకల్పన చేసినట్లు చెప్పారు. పట్టణంలోని 20 వార్డుల్లో స్వచ్ఛ కార్యక్రమాలను క్రమపద్ధతిలోనిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మడికొండ సంపత్‌కుమార్, చిదురాల దేవేందర్, పంచగిరి జయమ్మ, స్వచ్ఛభారత్ అధికారి గంజి వెంకటరెడ్డి, రాజు, సాంబయ్య, ప్రేమలత, రమ, ఉమ, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. అలాగే ఒకటవ వార్డులో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని టీఆర్ఎస్ నాయకుడు, కౌన్సిలర్ మడికొండ సంపత్ ప్రారంభించారు. ప్రతిరోజు ఉదయాన్నే వార్డులో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ తడి, పొడి చెత్తతోపాటు పరిసరాల పరిశుభ్రతపై చైతన్యపరుస్తున్నట్లు చెప్పారు. వార్డును నిర్ణీత గడువులో స్వచ్ఛ వార్డుగా తీర్చిదిద్దుతానన్నారు. దీనికి పారిశుధ్య సిబ్బంది, నగరపంచాయతీ అధికారులు సహకరిస్తున్న తీరు అభినందనీయమన్నారు.

ఈపాస్ యంత్రాలతోనే ఎరువులు కొనాలి

ఊకల్ రైతు సహకార సంఘం చైర్మన్ శ్రీనివాస్

గీసుగొండ : ఈ-పాస్ యంత్రాల ద్వారానే రైతులు ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేయాలని ఊకల్ రైతు సహకార సంఘం చైర్మన్ కక్కెర్ల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ఊకల్ రైతు సహకార సంఘం ఎరువుల దుకాణంలో మంగళవారం ఆయన ఈ-పాస్ యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎరువుల కోసం వచ్చే రైతులు ఆధార్ కార్డులతో పాటు బ్యాంకు ఖాతా పుస్తకాలను వెంట తీసుకురావాలని ఆయన సూచించారు. రైతులకు ఎరువుల బస్తాలపై ఇచ్చే సబ్సిడీని ప్రభుత్వం నేరుగా బ్యాంకు ఖాతాలోకి జమ చేస్తుందని చెప్పారు. సబ్సిడీతో రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో విజయ్‌కుమార్, సొసైటీ అధికారులు రమేశ్‌బాబు, సాంబశివరావు, బాలాజీ, మల్లయ్య, రాంబాబు, రైతులు పాల్గొన్నారు.



ఊకల్‌లో ఈపాస్ యంత్రాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాస్

గుడుంబా స్థావరాలపై దాడులు

పరకాల, నమస్తే తెలంగాణ : పరకాల ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారులు మండలంలోని పలు గ్రామాల్లో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ జగన్నాథరావు మాట్లాడుతూ.. శాయంపేట మండలం మైలారం, కాట్రపల్లి, నేరేడుపల్లి, గంగిరేణిగూడెం తండాల్లో నాటుసారాపై తనిఖీలను నిర్వహించినట్లు చెప్పారు. మైలారం గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న నూనె సదానందం, దూదిపాల సదాశివరెడ్డి ఇళ్లలో తనిఖీలు చేయగా మద్యం బాటిళ్లు, బీరు బాటిళ్లు లభ్యమయ్యాయని చెప్పారు. అనుమతి లేకుండా అమ్మకాలు జరుపుతున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. పరకాల మండలం పులిగిల్ల గ్రామంలో పాత నేరస్తులైన రాజమౌళి, ఉప్పలమ్మను తహసీల్దార్ హరికృష్ణ వద్ద బైండోవర్ చేశామన్నారు.

జీవాల ఆరోగ్యంపై జాగ్రత్త తీసుకోవాలి

రాయపర్తి, జనవరి 02 : మూగజీవాల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని పశువైద్యాధికారి ఐలయ్య అన్నారు. మంగళవారం మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో స్థానిక పశువైద్యశాల ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులలో సీజనల్‌గా వచ్చే వ్యాధులపై రైతులు సరైన అవగాహన కలిగి ఉండాలన్నారు. జీవాలలో ఏవైనా అనారోగ్య సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే పశు వైద్యులను సంప్రదించాలన్నారు. పశువులలో గాలి కుంటు వ్యాధి నివారణకు ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు విడుదల చేస్తోందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న టీకాలను రైతులు పశువులకు తప్పనిసరిగా వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్ర లలిత శ్రీనివాస్, ఉప సర్పంచ్ కునుసోతు సజ్జన్, పశు వైద్య సిబ్బంది నరేడ్ల రాము, హేమలత, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.



పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్న ఐలయ్య

పహాణీల్లో లోపాలుంటే అధికారుల దృష్టికి తేవాలి : తహసీల్దార్

రాయపర్తి : సాదాబైనామాల క్రమబద్ధీకరణలో భాగంగా మండల రెవెన్యూ అధికారులు చేసిన పహాణీలలో ఏవైనా లోపాలున్నట్లయితే రైతులు అధికారుల దృష్టికి తీసుకురావాలని స్థానిక తహసీల్దార్ వాసం రామ్మూర్తి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని 23 గ్రామ పంచాయతీల పరిధిలోని వ్యవసాయ భూముల వివరాలను రెవెన్యూ అధికారుల బృందాలు ఇంటింటి సర్వేలో సేకరించి నివేదికలు తయారు చేసినట్లు చెప్పారు. సర్వేలో వచ్చిన సమగ్ర సమాచారం ఆధారంగానే రెవెన్యూ ఉద్యోగులు కంప్యూటర్ పహాణీలలో పొందుపర్చారన్నారు. పహాణీల ప్రకాశన అనంతరం సంబంధిత భూ రికార్డుల కాపీలను మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల గోడలు, నోటీసు బోర్డులలో ప్రదర్శించినట్లు ఆయన వివరించారు. రైతులు వాటిని పరిశీలించి ఏవైనా మార్పులున్నట్లయితే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. ఈ సమావేశంలో డీటీ భానోద్దీన్, సూర్యప్రకాశ్, గిర్దావర్ కిరణకుమారి పాల్గొన్నారు.



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న రమణారెడ్డి

శివాలయం అభివృద్ధికి కృషి

దామెర : మండల కేంద్రంలో నిర్మిస్తున్న శివాలయం అభివృద్ధికి కృషి చేస్తానని టీఆర్ఎస్ జిల్లా నాయకుడు, రైతు సమన్వయ సమితి కన్వీనర్ బిల్లా రమణారెడ్డి అన్నారు. మంగళవారం శివాలయం గోపురం పనులను స్థానిక టీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఆధ్యాత్మిక భావన పెంపొందించేందుకు గతంలో ఉన్న శివాలయం స్థానంలో నూతన శివాలయం నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే రూ.30 లక్షల వ్యయం చేశామన్నారు. త్వరలో ధ్వజ స్తంభం, మెట్ల నిర్మాణాలను చేపడుతామన్నారు. శివలింగం, దేవతామూర్తుల విగ్రహాలు తయారవుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు అనిల్‌రెడ్డి, రాంరెడ్డి, దామెర రవీందర్, రావుల స్వామి, లింగయ్య, వేల్పుల శ్రీనివాస్, కిషోర్, సుందర్, శిల్పి భాస్కర్ పాల్గొన్నారు.



నూతన సంవత్సర వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఎంపీడీవో

మరుగుదొడ్ల నిర్మాణంలో మండలం ముందంజ : ఎంపీడీవో

గీసుగొండ, జనవరి 02 : మరుగుదొడ్ల నిర్మాణంలో జిల్లాలోనే గీసుగొండ మండలం ముందు ఉండటంతో బ్రాండ్ ఇమేజ్ మండలం మారుపేరని ఎంపీడీవో వీరమల్ల సాయిచరణ్ అన్నారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని మంగళవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ ముంత కళావతి కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ 2017 సంవత్సరం కంటే అధికారులు ప్రజాప్రతినిధులు మరింత స్ఫూర్తితో పనులు చేయాలని ఆయన సూచించారు. గత సంవత్సరంలో మండలంలో అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతోనే గ్రామాల్లో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. అధికారులు సహకారంతో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముంత కళావతి, ఈవోపీఆర్డీ రవీంద్రారెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు ముంతరాజయ్య, ఎంపీటీసీలు కామని భాస్కర్, శ్రీనివాస్, సరిత, మండల కోఆప్షన్ మెంబర్ అక్తర్ పాషా, ఏపీఎం సురేశ్‌కుమార్,ఏపీవో మోహనరావు, సర్పంచులు కార్యదర్శులు పాల్గొన్నారు.

చలికాలం.. జర జాగ్రత్త !

- పాడిపశువుల పోషణలో మెళకువలు పాటించాలి
- పశువుల శరీరంలో మార్పు వచ్చే అవకాశం
- పాలదిగుబడిపై ప్రభావం
- పశువైద్యాధికారుల సలహాలు, సూచనలు పాటిస్తే లాభాలు



నర్సంపేట రూరల్, జనవరి 02 : చలికాలంలో పాడిపశువుల పోషణలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. సాధారణంగా పాడి పశువులు అల్ప ఉష్ణోగ్రత, అధిక చలి, తీవ్ర చలిగాలుల వల్ల అనారోగ్యానికి గురవుతుంటాయని పశువైద్యాధికారులు చెబుతున్నారు. పాడిపశువుల పోషణలో జాగ్రత్తలు పాటిస్తే ఉత్తమ ఫలితాలు సాధించొచ్చని అంటున్నారు. ఈ క్రమంలో పాడి పశువుల పోషణలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. శీతాకాలంలో పాడి పశువుల శరీరంలో తీవ్రమైన మార్పులు వస్తుంటాయి. ముఖ్యంగా జీర్ణవ్యవస్థ మందగించడం వల్ల అవి ఆహారం సక్రమంగా తీసుకోవని, దీంతో శరీరంలో పోషక పదార్థాలు తగ్గిపోతాయని పశువైద్యాధికారులు చెబుతున్నారు. దీంతో పాల దిగుబడి కూడా తగ్గుతుందంటున్నారు. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే చలికాలంలోనూ పాడి పశువుల పోషణ సులువుగా ఉంటుందని చెబుతున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- పాడి పశువులకు అనుకూలంగా ఉండేలా సరైన వసతి కల్పించాలి.
- వాతావరణంలో ఉండే ఉష్ణోగ్రత కంటే పాకలలో ఎక్కువ ఉష్ణోగ్రత ఉండేటట్లు ఏర్పాట్లు చేసుకోవాలి.
- పరాన్న జీవుల నిరోధక చర్యలు చేపట్టాలి. దీనికి గాను సర్వపరాన్న జీవుల రోగనిరోధక మందులు వాడాలి. అల్బెండజోల్ వాడి జీర్ణవ్యవస్థ ప్రక్రియ మందగించకుండా చూడాలి.
- శీతాకాలపు ఆహార అలవాట్లలో మార్పులు చేయాలి. దీనికి గాను పాడి పశువులకిచ్చే సమీకృత ఆహారంలో ఫాస్పేట్ సమృద్ధిగా లభించే గోధుమ తవుడు కలిపి తయారు చేసిన దాణాను అందించాలి.
- చలి కాలంలో అల్ప ఉష్ణోగ్రత వలన సూక్ష్మజీవులు ఊపిరితిత్తులపై ప్రభావం చూపి శ్వాసకోశ వ్యాధులకు గురి చేస్తుంటాయి. దీని వలన ఊపిరితిత్తులు, పొరవాపునకు గురవుతాయి. దీంతో శ్వాసక్రియలో మార్పులు వచ్చి వ్యాధి సోకిన పశువుల్లో శ్వాస తీసుకోవడం కష్టంగా మారుతుంది. ఈ కాలంలో వ్యాధి నిరోధక మందులైన యాంటి బయోటిక్ పౌడర్‌ను దాణాలో కలిపి ఇవ్వాలి.
- రాత్రి వేళల్లో పశువులను షెడ్లలోనే ఉంచి చుట్టూ గోనె సంచులను వేలాడదీయాలి.
- పాకలలో నేలపై రాత్రి పూట వరిగడ్డిని పరిచి వెచ్చదనాన్ని కల్పించాలి.
- షెడ్లలో ఉష్ణోగ్రత పెంచేందుకు రూం హీటర్లను అమర్చాలి. ఈ విధంగా చర్యలు చేపడితే శీతాకాలంలో పాల దిగుబడి తగ్గకుండా ఉంటుంది.
- పశుగ్రాసంపై ప్రత్యేక దృష్టి సారించాలి. ఎండు మేత, పచ్చిమేత, దాణా అనేవి పశువుల మేతలో ప్రధాన అంశాలుగా చెప్పవచ్చు.
- చలికాలంలో పశువులకు ఎక్కువ దాణా అవసరం. మేత ఉంటేనే పశువులు ఆరోగ్యంగా ఉంటాయి. ఆరోగ్యంగా ఉన్న పశువులు మాత్రమే పాలు ఎక్కువ ఇస్తాయి. ముఖ్యంగా రైతుకు 60 నుంచి 70శాతం పశువుల మేతకే ఖర్చు అవుతుంది. పశువుల జాతి, బరువును బట్టి మేతను అందించాలి. ఒక్కో పశువుకు రోజుకు 30 నుంచి 40కిలోల పచ్చి మేతను అందించాలి. పచ్చి మేతలో పశువుకు కావాల్సిన అన్ని రకాల మాంస కృతులు లభిస్తాయి.

పశు సంరక్షణపై దృష్టి సారించాలి



రైతులు పాడిపశువుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలి. ముఖ్యంగా చలికాలంలో పశు పోషణలో జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే పశువులు ఆరోగ్యంగా ఉంటాయి. తద్వారా పాల దిగుబడి అధికంగా వస్తుంది. చలికాలంలో వెచ్చదనంతో కూడిన పాకలు ఏర్పాటు చేయాలి.

– ముద్దసాని శ్రీధర్‌రావు, పశువైద్యాధికారి, నర్సంపేట

ప్రారంభోత్సవానికి సిద్ధమైన జీపీ భవనం

- అన్ని హంగులతో రూపుదిద్దుకున్న కార్యాలయం
- 5న ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం
- ఏర్పాట్లు పూర్తి చేసిన పంచాయతీ పాలకులు



కొత్తగా నిర్మించిన రాజుపేట గ్రామ పంచాయతీ కార్యాలయం

నర్సంపేట రూరల్, జనవరి02: మండలంలోని రాజుపేట గ్రామ పంచాయతీ నూతన కార్యాలయ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. అన్ని హంగులతో కార్యాలయ భవనం రూపుదిద్దుకుంది. ఈ కార్యాలయ భవనాన్ని ఈ నెల 5న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ఈ మేరకు పంచాయతీ పాలకులు పది రోజులుగా యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరడంతో ప్రభుత్వం నూతన భవన నిర్మాణానికి రూ.16.85లక్షల నిధులు కేటాయించింది. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈ భవన నిర్మాణాన్ని కాంట్రాక్టర్ సకాలంలో పూర్తి చేశారు. రెండు గదులు, ఒక వరండా, మరో రెండు హాళ్లతో భవనం రూపుదిద్దుకుంది. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ఐటీడీఏ గ్రాంట్‌తో అతి తక్కువ సమయంలో భవనాన్ని నిర్మించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి డిప్యూటీ సీఎంతోపాటు ఎంపీ అజ్మీర సీతారాంనాయక్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గద్దల పద్మ తదితరులు హాజరుకానున్నారు. అలాగే, ఇదే గ్రామంలో రూ. 8లక్షలతో నూతనంగా నిర్మించతలపెట్టిన గౌడ సంఘం కమ్యూనిటీ హాల్, రూ.10లక్షలతో నిర్మించనున్న అంతర్గత రహదార్లకు శంకుస్థాపన చేయనున్నట్లు సర్పంచ్ భూక్య ధర్మి తెలిపారు.

'విద్యార్థులు మానవీయ విలువలు కలిగిఉండాలి'



విద్యార్థులతో నాటికలు వేయిస్తున్న దృశ్యం

సంగెం,జనవరి 02 : విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే మానవీయ విలువలను అలవర్చుకోవాలని స్వచ్ఛంద సామాజిక అవార్డు గ్రహీత బీ మాణిక్యరావు సూచించారు. మండలంలోని రాంచంద్రాపురం గ్రామంలోని కాకతీయ పాఠశాలలో మానవతా విలువలపై మంగళవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరోపకారం, అమ్మానాన్న కోసం, ఏయిడ్స్, సేవకుడే నాయకుడు, మానవతా విలువలు, పర్యావరణ పరిరక్షణ అనే అంశాలపై సాంఘిక నాటికలు వేయంచారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాణిక్యరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మానవీయ విలువలను అలవర్చుకున్నప్పుడే సమాజంలో ఉన్నతులుగా ఎదుగుతారన్నారు. లక్ష్యాలను సాధించాలంటే ప్రణాళిక అవసరమన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బోంపెల్లి దిలీప్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు ఉచిత శిక్షణ

నర్సంపేట, నమస్తేతెలంగాణ : భవన నిర్మాణ కార్మికులకు ఉచిత నైపుణ్య శిక్షణను ఇవ్వనున్నట్లు న్యాక్ ట్రైనింగ్ ఉమ్మడి జిల్లాల అసిస్టెంట్ డైరెక్టర్ డీ గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ నిర్మాణ రంగ సంస్థ(న్యాక్), కార్మిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తాపీ మేస్త్రీలు, పేయింటింగ్, ప్లంబింగ్, ఎలక్ట్రిషన్, కార్మికులకు 15 రోజుల పాటు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా రోజు రూ.300 ఉపకార వేతనం, యూనిఫాం, స్టడీ మెటీరియల్‌తోపాటు భోజనం కూడా అందిస్తామని వివరించారు. అనంతరం స్కిల్ సర్టిఫికెట్ అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తిగలవారు కార్మిక శాఖ జారీ చేసిన గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ కాపీలు, నాలుగు పాస్‌ఫొటోలతో నర్సంపేటలోని చైతన్య కళాశాలలోని న్యాక్ సెంటర్‌లో ఈ నెల 6వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 78933 76683 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

రాజేందర్‌కు సావిత్రీబాయి పూలే రాష్ట్ర స్థాయి అవార్డు



నల్లబెల్లి, జనవరి 02 : సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఏటా ఇచ్చే రాష్ట్ర స్థాయి అవార్డుకు ఈసారి మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు ఉడుత రాజేందర్‌ను ఎంపిక చేసినట్లు సావిత్రీబాయి పూలే ఉమ్మడి జిల్లాల కన్వీనర్ వక్కల కుమార్ తెలిపారు. రాజేందర్ రుద్రగూడెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెరిగేందుకు కృషి చేశారని తెలిపారు. బుధవారం హన్మకొండలోని అంబేద్కర్ భవన్‌లో జరిగే కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి చేతుల మీదుగా రాజేందర్ అవార్డును అందుకోనున్నారు.

17. సర్కారియా కమిషన్
- కేంద్రప్రభుత్వం 1983, జూన్ 9న రంజిత్‌సింగ్ సర్కారియా ఆధ్వర్యంలో ఒక ఉన్నతస్థాయి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కేంద్ర, రాష్ర్టాల మధ్య సంబంధాల పునఃపరిశీలన దీని ముఖ్య ఉద్దేశం. ఈ కమిషన్ తన నివేదికను 230 సిఫారసులతో 1987, అక్టోబర్ 27న సమర్పించింది.

18. ఆర్థిక సంఘం
- 280, 281 అధికరణలు ఆర్థిక సంఘం గురించి వివరిస్తున్నాయి. ప్రతి ఐదేండ్లకోసారి రాష్ట్రపతి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తారు. ఇది కేంద్ర, రాష్ర్టాల మధ్య ఆదాయ వనరుల పంపిణీ విషయంలో రాష్ట్రపతికి తగిన సిఫారసులు చేస్తుంది.

19. అంతర్రాష్ట్ర మండలి
- నిబంధన 263 ప్రకారం అంతర్రాష్ట్ర మండలి ఏర్పాటయ్యింది. దీన్ని 1990, మే 28న రాష్ట్రపతి ఏర్పాటు చేశారు. రాష్ర్టాల మధ్య సమన్వయం లేదా సమానత్వం సాధించడం దీని లక్ష్యం.


20. నీతి ఆయోగం
- ప్రణాళిక సంఘాన్ని రద్దుచేసి దాని స్థానంలో 'నీతి ఆయోగ్' (NITI Ayog- National Institution of Transforming India Ayog)ను 2015, జనవరి 1 నుంచి అమల్లోకి తెచ్చారు. పేదరిక నిర్మూలన, అసమానతల తొలగింపు దీని లక్ష్యాలు. నీతి ఆయోగ్‌కు చైర్మన్‌గా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

హైకోర్టు నిర్మాణం, విధులను వివరించే అధికరణలు?




ధరావత్ సైదులు నాయక్
జూనియర్ లెక్చరర్
పుల్కల్
సంగారెడ్డి జిల్లా

INTER SPECIAL
Sr. CIVICS

2 మార్కుల ప్రశ్నలు-జవాబులు

కేంద్రప్రభుత్వం

1. ప్రధాన మంత్రి నియామకం
- లోక్‌సభలో మెజారిటీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ప్రధానమంత్రిగా రాష్ట్రపతి నియమిస్తారు. కేంద్రప్రభుత్వ వాస్తవ కార్యనిర్వహణ అధిపతి ప్రధానమంత్రి.

2. కేంద్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?
- కేంద్ర మంత్రిమండలిలో మూడు రకాల మంత్రులు ఉంటారు.
  1) క్యాబినెట్ మంత్రులు
  2) డిప్యూటీ మంత్రులు
  3) స్టేట్ మంత్రులు

3. మంత్రిమండలి అర్హతలు
- మంత్రులుగా నియమితులయ్యేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి. అవి..
  1) పార్లమెంట్ ఉభయసభల్లో ఒకదానిలో సభ్యత్వం కలిగి ఉండాలి.
  2) ఒకవేళ సభ్యత్వం లేనట్లయితే కార్యాలయంలో విధులు చేపట్టిన ఆరునెలల్లోపు పార్లమెంట్ ఉభయ సభల్లో ఏదో ఒకదానికి ఎన్నిక కావాలి.

4. సమష్టి బాధ్యత అంటే ఏమిటి?
- పార్లమెంటరీ ప్రభుత్వ లక్షణాల్లో అత్యంత ప్రధానమైనదే సమష్టి బాధ్యత. ఈ నియమాన్ని బ్రిటిష్ రాజ్యాంగం నుంచి స్వీకరించారు. అధికరణ 75(3) ప్రకారం మంత్రిమండలి లోక్‌సభకు సమష్టి బాధ్యత వహిస్తుంది.

5. కోరం అంటే?
- సభ సమావేశాల నిర్వహణకు కావాల్సిన కనీస సభ్యుల హాజరు సంఖ్యయే కోరం. అంటే 1/10వ వంతు అని అర్థం. సభలో కోరం ఉంది/లేనిది నిర్ధారించే అధికారం స్పీకర్ లేదా చైర్మన్‌కు ఉంటుంది.

6. సమావేశాలు
- పార్లమెంట్ సమావేశాల తేదీ, సమయాలు రాష్ట్రపతి ద్వారా నిర్ణయించబడుతాయి. పార్లమెంట్ ఏడాదికి మూడుసార్లు సమావేశమవుతుంది.
  1) ఫిబ్రవరి–మార్చి – బడ్జెట్ సమావేశాలు
  2) నవంబర్–డిసెంబర్ – శీతాకాల సమావేశాలు
  3) జూలై–ఆగస్టు – వర్షాకాల సమావేశాలు

7. స్పీకర్
- స్పీకర్ పదవిని.. బ్రిటిష్ కామన్ సభ స్పీకర్ పదవిని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేశారు. లోక్‌సభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ గురించి 93–97 అధికరణలు వివరిస్తున్నాయి.

8. రాజ్యసభ నిర్మాణం
- నిబంధన 80 రాజ్యసభ ఏర్పాటు గురించి తెలియజేస్తుంది. రాజ్యసభను ఎగువసభ, పెద్దల సభ, శాశ్వత సభ అని అంటారు. దీని గరిష్ఠ సభ్యుల సంఖ్య 250. ప్రస్తుతం 245 మంది సభ్యులు ఉన్నారు.

9. లోక్‌సభ నిర్మాణం
- ప్రజల సభ అని పిలిచే లోక్‌సభలో గరిష్ఠంగా 552 మంది సభ్యులు ఉంటారు. ప్రస్తుతం 545 మంది సభ్యులు ఉన్నారు. ఆంగ్లో ఇండియన్ తెగకు చెందిన ఇద్దరిని రాష్ట్రపతి నియమిస్తారు.

10. లోక్‌సభ సభ్యుల అర్హతలు
- లోక్‌సభ సభ్యులుగా పోటీచేసే వ్యక్తులు కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) 25 ఏండ్ల వయస్సు పూర్తిచేసుకుని ఉండాలి.
  3) పార్లమెంట్ నిర్ణయించిన ఇతర అర్హతలు ఉండాలి.

11. రాజ్యసభ సభ్యుల అర్హతలను తెల్పండి?
  1) భారత పౌరసత్వాన్ని కలిగి ఉండాలి.
  2) 30 ఏండ్లు నిండి ఉండాలి.
  3) పార్లమెంట్ ఎప్పటికప్పుడు నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అర్హతలను గురించి రాయండి?
- సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు కావాల్సిన అర్హతలు..
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) ఏదైనా హైకోర్టులో ఐదేండ్లు న్యాయమూర్తిగా పని చేసి ఉండాలి. లేదా
  3) ఏదేని హైకోర్టులో పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.
  4) రాష్ట్రపతి దృష్టిలో ప్రముఖ ధర్మశాస్త్రవేత్త అయి ఉండాలి.

13. కోర్ట్ ఆఫ్ రికార్డ్
- దేశ అత్యున్నత న్యాయస్థానం కోర్ట్ ఆఫ్ రికార్డ్‌గా పనిచేస్తుంది. అంటే తీర్పులు నమోదు చేయబడి, భద్రపర్చబడతాయి. దీన్నే కోర్ట్ ఆఫ్ రికార్డ్ అంటారు.

14. న్యాయ సమీక్షాధికారం అంటే ఏమిటి?
- న్యాయసమీక్షాధికారానికి పుట్టినిల్లు అమెరికా దేశం. శాసన సభలు రూపొందించే చట్టాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే అవి చెల్లవని న్యాయస్థానాలు కొట్టివేయడాన్ని న్యాయ సమీక్షాధికారం అంటారు.

15. హైకోర్టు న్యాయమూర్తుల అర్హతలు
- హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించబడేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) ఏదైనా ఒక న్యాయ కార్యాలయంలో పదేండ్లు పని చేసి ఉండాలి.
  3) ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ హైకోర్టుల్లో వరుసగా పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.

16. హైకోర్టుకు ఉన్న ఏవైనా మూడు పరిపాలన విధులను రాయండి?
  1) కింది కోర్టుల సమాచారాన్ని తెప్పించుకోవడం
  2) ఒక కేసుని ఒక కోర్టు నుంచి మరో కోర్టుకు బదిలీ చేయడం
  3) కింది న్యాయస్థానాలకు సంబంధించిన దస్త్రాలు, రికార్డులను పరిశీలించడం

17. హైకోర్టు
- రాష్ట్రస్థాయి న్యాయవ్యవస్థలో హైకోర్టు అత్యున్నతమైనది. 214-231 వరకుగల అధికరణలు హైకోర్టు నిర్మాణం, విధులను గురించి వివరిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో 24 హైకోర్టులు ఉన్నాయి.

రాష్ట్రప్రభుత్వం

1. గవర్నర్ నియామకం గురించి రాయండి?
- రాష్ట్రప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన అధిపతి గవర్నర్. 155 అధికరణ ప్రకారం గవర్నర్‌ను రాష్ట్రపతి నియమిస్తాడు. ఈ విషయంలో రాష్ట్రపతి ప్రధానమంత్రి సలహాను పాటిస్తారు.

2. గవర్నర్ విచక్షణాధికారాలు?
  1) ముఖ్యమంత్రిని ఎంపిక చేయడం
  2) రాష్ట్ర మంత్రిమండలిని తొలగించడం
  3) శాసనసభను రద్దుచేయడం
  4) రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాల్సిందిగా రాష్ట్రపతికి సలహా ఇవ్వడం

3. రాష్ట్ర కార్యనిర్వహణ శాఖ
- రాష్ట్రప్రభుత్వ కార్యనిర్వహణ అధికారాలన్నీ గవర్నర్ ఆధీనంలో ఉంటాయి.
  1) ముఖ్యమంత్రిని నియమిస్తాడు.
  2) ముఖ్యమంత్రి సలహా మేరకు మంత్రులను నియమిస్తాడు.

4. గవర్నర్ శాసనసభ్యాల అధికారాలు ఏవేనా రెండు రాయండి.
  1) గవర్నర్ శాసనసభను సమావేశపరుస్తాడు. వాయిదా వేస్తాడు. శాసనసభను రద్దు చేస్తాడు.
  2) శాసనమండలిలో 1/6వ వంతు సభ్యులను నామినేట్ చేస్తాడు.

5. ముఖ్యమంత్రి
- రాజ్యాంగంలోని 163, 164 అధికరణలు ముఖ్యమంత్రి పదవిని గురించి తెలుపుతాయి. 164 అధికరణ ప్రకారం గవర్నర్ రాష్ట్ర శాసన సభలో మెజార్టీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ముఖ్యమంత్రిగా నియమిస్తాడు.

6. రాష్ట్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?
  1) ముఖ్యమంత్రి 2) క్యాబినెట్ మంత్రులు
  3) రాష్ట్రమంత్రులు

7. విధానసభ నిర్మాణాన్ని తెల్పండి?
- విధానసభను అసెంబ్లీ అని అంటారు. ప్రతి రాష్ర్టానికి ఒక విధానసభ ఉంటుంది. విధాన సభ సభ్యుల సంఖ్య కనీసం 60, గరిష్ఠంగా 500కు మించరాదు. తెలంగాణ విధానసభ సభ్యుల సంఖ్య 119. విధానసభ సభ్యులను ఎమ్మెల్యేలు అంటారు.

8. విధానసభ సభ్యుల అర్హతల గురించి రాయండి?
- విధానసభ సభ్యులుగా పోటీచేసే అభ్యర్థి కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) 25 ఏండ్ల వయస్సు కలిగి ఉండాలి.
  3) లాభాన్నిచ్చే పదవిలో ఉండరాదు.
  4) పార్లమెంట్ నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

నోట్: ఒక వ్యక్తి ఏకకాలంలో పార్లమెంట్ ఉభయసభల్లోనూ లేదా రాష్ట్ర శాసనసభలో సభ్యుడిగా ఉండరాదు.

9. శాసనసభ స్పీకర్
- శాసనసభ కార్యకలాపాల నిర్వహణ కోసం విధానసభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ సభను హుందాగా నిర్వహిస్తాడు. శాసనసభ తీర్మానం ద్వారా అతడిని తొలగించవచ్చు.

10. శాసనమండలి/విధాన పరిషత్తు
- విధాన పరిషత్తు అనేది ఎగువ సభ దేశంలో 7 రాష్ర్టాల్లో విధాన మండలి ఉంది. అవి 1) తెలంగాణ 2) బీహార్ 3) ఉత్తరప్రదేశ్ 4) కర్ణాటక 5) మహారాష్ట్ర 6) ఆంధ్రప్రదేశ్ 7) జమ్ముకశ్మీర్

11. విధాన పరిషత్తు సభ్యుల అర్హతలను తెల్పండి?
  1) భారతీయ పౌరసత్వం ఉండాలి.
  2) 30 ఏండ్ల వయస్సు నిండి ఉండాలి.
  3) పార్లమెంట్ కాలానుగుణంగా నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. విధాన పరిషత్తు నిర్మాణాన్ని తెల్పండి?
  1) 1/3వ వంతు స్థానిక సంస్థల సభ్యులు (ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్)
  2) 1/3వ వంతు శాసనసభ్యులు (ఎమ్మెల్యే)
  3) 1/12వ వంతు ఉపాధ్యాయులు
  4) 1/12వ వంతు పట్టభద్రులు
  5) 1/6వ వంతు గవర్నర్ నామినేట్ చేస్తారు.

13. కేంద్ర జాబితాపై ఒక నోట్ రాయండి?
- జాతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు కేంద్ర జాబితాలో ఉంటాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంట్‌కు ఉంది. రాజ్యాంగం ప్రారంభంలో ఇవి 97 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 99 ఉన్నాయి.
  ఉదా: ద్రవ్యం, బ్యాంకింగ్, నాణేలు, రైల్వేలు, తంతి తపాలా మొదలైనవి.

14. రాష్ట్ర జాబితా
- ప్రాంతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు రాష్ట్రజాబితాలో ఉంటాయి. వీటిపై శాసనాలను తయారుచేసే అధికారం పార్లమెంట్‌కు, రాష్ట్రశాసనసభలకు ఉంది. ఇవి ప్రారంభంలో 66 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 61 ఉన్నాయి.
  ఉదా: వ్యవసాయం, పోలీసు, శాంతిభద్రతలు మొదలైనవి.

15. ఉమ్మడి జాబితా
- ఉమ్మడి జాబితాను రాజ్యాంగ నిర్మాతలు ఆస్ట్రేలియా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితాల్లో పేర్కొనని అంశాలు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు ఉంది.
  ఉదా: విద్య, వివాహం, విడాకులు, తూనికలు, కొలతలు మొదలైనవి.

16. అవశిష్ట అంశాలు
- అవశిష్ట అంశాలను కెనడా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. ఒక అంశం అవశిష్ట అంశమా! కాదా! అని నిర్ధారించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది. వీటిపై పార్లమెంట్‌కు మాత్రమే శాసన అధికారం ఉంది.
  ఉదా: అంతరిక్ష యానం.

ఆలోచనే పెట్టుబడి..
అధికంగా దిగుబడి..!



అరటిగోలకు పాలిథీన్‌కవర్



- ఆరుతడి పంటల్లో మేటి
- ఉమ్మడి జిల్లాకు స్వీట్‌కార్న్ పరిచయం
- ప్రభుత్వ సబ్సిడీతో ముందుకు
- నిరుద్యోగాన్ని జయించిన రైతు వైకుంఠం..
- జాతీయ స్థాయిలో గుర్తింపు


దామెర : ఉన్నత చదువులు చదివాడు.. ఉద్యోగ అన్వేషణలో విఫలమయ్యాడు.. అయినా ఏదో సాధించాలనే తపన.. పదిమందిలో ప్రత్యేకంగా నిలవాలన్న ఆరాటం.. ఆ యువకుడిని లక్ష్యం వైపు నడిపిచింది. ఉద్యోగం రాలేదని నిరుత్సాహ పడకుండా ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాడు.. తనకున్న వ్యవసాయ భూమిలో ఆరుతడి పంటలతో లాభాల సేద్యం చేస్తున్నారు దామెర మండలం ఊరుగొండ గ్రామానికి చెందిన యువ రైతు వైకుంఠం. ప్రభుత్వమందించే ప్రోత్సాహకాలు, రాయితీని సద్వినియోగం చేసుకున్నారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పంటలను పండించి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నాడు. వరంగల్ రూరల్ జిల్లా దామెర మండలంలోని ఊరుగొండ గ్రామానికి చెందిన ఈ రైతు ఇంటర్మీడియట్ చదివి ఎస్‌డీఎల్‌సీఈలో డిగ్రీ పూర్తి చేశాడు. ఆ తరువాత కాకతీయ యూనివర్సిటీలో ఓ ప్రొఫెసర్ వద్ద కారు డ్రైవర్‌గా పని చేశారు. ఈ క్రమంలో తన ఆలోచనకు పదును పెట్టాడు. ఊరుగొండ-పసరగొండ మూలమలుపు వద్ద తనకున్న రెండెకరాలన్నర వ్యవసాయ భూమిలో పంటలు పండించాలని భావించాడు. అరటి, మొక్కజొన్న, పసుపు, వరి, క్యారెట్, క్యాబేజీ, కంది తదితర పంటలను పండిస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.

ఆలుగడ్డ పంటకోసం..

ఆలుగడ్డ(పొటాటో)ను పండించిన ఈ రైతు ఆధునిక పద్ధతుల్లో మరిన్ని లాభాలను అర్జించేందుకు హిమాచల్ ప్రదేశ్ సీమ్లాకు వెళ్లాడు. అక్కడ ఆలుగడ్డ పండించడంలో పాటిస్తున్న మెళకువలను తెలుసుకున్నాడు. అప్పటి నుంచి ఎటువంటి నష్టం రాకుండా ఆలుగడ్డ పంటను పండిస్తున్నాడు.

అరటిలో మేటి..

అరటిని పండించడంలో రైతు వైకుంఠం ఆరితేరాడు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు పాటిస్తూ అధిక లాభాలను అర్జించడం, మేలు రకమైన అరటిని పండించేందుకు నూతన విధానాలతో ముందుకు సాగుతున్నాడు. గతంలో లోకల్‌వెరైటీగా ఉన్న నాంథెడ్ రకాన్ని తీసుకుని అరటిని పండించాడు. తక్కువలాభం రావడంతో 2006 సంవత్సరంలో టిష్యూ కల్చర్‌తో అరటిని పండించాడు. దీంతో అరటి మొక్క ఎదగడమే కాకుండా అరటిగేల కూడా పాలిథీన్‌కవర్లు కప్పి అరటికాయకు మచ్చలు రాకుండా చర్యలు తీసుకున్నాడు. దీంతో రంగు కూడా మారడంతో మార్కెట్‌లో భలే గిరాకీ పలుకుతోంది.



అరటి తోట

బెడ్‌సిస్టంపై అరటి పంట పండించేందుకు కృషి

హర్టికల్చర్ అధికారుల ప్రోత్సాహంతో జాతీయ అరటి ఫెస్టివల్ పాల్గొనేందుకు ఈ సంవత్సరం జులై 20న తమిళనాడు రాష్ట్రంలోని తేనికి, గతేడాది జనవరి నెలలో కూరగాయలసాగు, గ్రీన్‌హౌస్‌పై ఢిల్లో జరిగిన సదస్సుకు వైకుంఠం వెళ్లాడు. అక్కడ ఉన్న పరిస్థితులను అర్థం చేసుకుని వచ్చే సంవత్సరం అరటిపంటను కూడా బెడ్‌సిస్టంపై పండించేందుకు సిద్ధమవుతున్నాడు.

ప్రభుత్వ ప్రోత్సాహకం

ఆరుతడి పంటలను పండిస్తున్న వైకుంఠంను ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోంది. వ్యవసాయశాఖ జేడీఏ ఉషారాణి, హరికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ సునిత, ఉమారెడ్డి సూచనలతో పంటలను పండించడంలో మేటిగా నిలుస్తూ తోటి రైతులకు అదర్శంగా నిలుస్తున్నాడు. అప్పటి కలెక్టర్ వాకాటి కరుణ సైతం వైకుంఠం చేస్తున్న వ్యవసాయాన్ని మెచ్చుకుని ప్రభుత్వ పరంగా రెండు ఆవులను అందజేసింది.

ఉమ్మడి జిల్లా ఆదర్శరైతు అవార్డు

ఉమ్మడి జిల్లాలైన వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగామ, భూపాలపల్లి, మహబూబాబాద్‌ల ఆదర్శ రైతుగా చెల్పూరి వైకుంఠంను ప్రభుత్వ గుర్తించింది. ఈ మేరకు2016 సంవత్సరం డిసెంబర్ 24వ తేదీన హైదరాబాద్‌లో వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా ఆదర్శ రైతు అవార్డును వైకుంఠం అందుకున్నారు.



అప్పటి కలెక్టర్ వాకాటి కరుణ అందించిన ఆవుతో వైకుంఠం

మొక్కజొన్న-స్వీట్‌కార్న్

మొక్కజొన్న పంటను చాలామంది రైతులు పండిస్తారు. అవేమీ పట్టించుకోకుండా యువ రైతు వైకుంఠం 2011లో రోడ్డుపై కంకులను కాల్చి అమ్ముతుండడాన్ని గమనించాడు. వంశీ ఆగ్రోస్ తయారు చేసిన సింజెంటా షుగర్-75 రకం తీసుకుని తన పంట చేలో పండించాడు. వాటిని రోడ్డుపై కాల్చి అమ్మగా మొదట్లో వాటిని కొనేవారే కరువయ్యారు. ఈ నేపథ్యంలో కంకులను ఉడకబెట్టి కాల్చి అమ్మడం మొదలు పెట్టాడు. వరంగల్-ఏటూరునాగారం, భూపాలపల్లి తదితర ప్రాంతాలకు వెళ్లే వాహనదారులు, పాదచారులు, ప్రయాణికులు రూ.10కి ఒక స్వీట్‌కార్న్ కొనుగోలు చేసుకుని తింటూ వెళ్లిపోతుండేవారు. నెల రోజుల్లోనే వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, భూపాలపల్లి, జనగామ వంటి ప్రాంతాలకు స్వీట్‌కార్న్ పరిచమైంది. వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు వైకుంఠం వద్దకు వచ్చి స్వీట్‌కార్న్ విషయమై తెలుసుకుని పంటను పండించి మార్కెట్‌కు తరలించి ఆర్థికంగా ఎదిగారు. రెండెకరాలకు రూ.40వేల పెట్టుబడి పెడితే లాభం రూ.1.10లక్షల లాభాన్ని ఆర్జించారు ఒక్కో రైతు.

మొక్కజొన్నలో - పసుపు అంతరపంట

మొక్కజొన్న పండించేందుకు అంతరపంటగా పసుపును సాగు చేస్తున్నాడు. పంటల మార్పిడితో మొదటగా మొక్కజొన్న చేతికి వస్తుంది. ఆతర్వాత పసుపు పంట చేతికి వస్తుందని రైతు ధీమా వ్యక్తం చేస్తున్నాడు. ప్రస్తుతం పసుపును బెడ్‌సిస్టంపై పండిస్తున్నాడు. తానే స్వయంగా వరంగల్‌లో తయారు చేయించి ఎకరానికి రూ.లక్ష లాభాన్ని అర్జిస్తున్నాడు.



అంతర పంటగా కంది- క్యారెట్‌సాగు..

ప్రభుత్వం ఇచ్చే 90శాతం సబ్సిడీతో విత్తనాలను కొనుగోలు చేసి అంతర పంటగా కందిని క్యారెట్‌ను పండిస్తున్నాడు. వరిలో శ్రీపద్ధతి ద్వారా వరి పంటను పండించడం గమనార్హం శ్రీసాయి రైతు మిత్ర సంఘంలో సభ్యుడైన ఈ రైతు హార్‌వేస్టర్(వరికోత మిషన్) ప్రభుత్వం నుంచి 50శాతం సబ్సిడీ పొంది ఆ పరికరాన్ని కూడా వినియోగిస్తున్నాడు.

సబ్సిడీపై క్యాబేజీ..

ప్రభుత్వం అందిస్తున్న 50శాతం సబ్సిడీతో క్యాబేజీ విత్తనాలను కొనుగోలు చేసి తన పంటపొలంలో పండిస్తున్నాడు. ఎకరానికి రూ.35 నుంచి 40వేల పెట్టుబడి పెడితే ఖర్చులు పోను రూ.70వేలవరకు లాభం పొందుతున్నాడు.



క్యాబేజీ పంట



ఆధునిక పద్ధతులు పాటిస్తే లాభాలు

ప్రభుత్వం విత్తనాలు, పరికరాలపై ఇచ్చే సబ్సిడీలను వినియోగించుకుంటున్నా. పంటకు తెగుళ్లు సోకితే వెంటనే శాస్త్రవేత్తలు, అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా. సేంద్రియ ఎరువులతో అధిక లాభాలు వస్తున్నాయి. పంటల మార్పిడి, మెళకువలను పాటిస్తే ఎంతో మంచిది. సీఎం కేసీఆర్ స్ఫూర్తితో వరంగల్ ఉమ్మడి జిల్లా ఆదర్శ రైతు అవార్డును అందుకున్నా. బెడ్‌సిస్టంను ప్రతీ రైతు పాటిస్తే అధిక దిగుబడులు, లాభాలను పొందవచ్చు.

- చెల్పూరి వైకుంఠం (రైతు-ఊరుగొండ)



ఐనవోలు: మల్లికార్జునస్వామి



మల్లికార్జునస్వామి ఆలయ ప్రాంగణం





ఐనవోలు: మినరల్ వాటర్ ప్లాంట్

- రూ.లక్షల నిధులతో మౌలిక సదుపాయాలు..
- సీసీ కెమెరాలతో జాతర పర్యవేక్షణ
- రాతి ప్రహరీ, కళాతోరణం నిర్మాణంతో ఆలయానికి కొత్త శోభ
- ఉపముఖ్యమంత్రి కడియం ఆదేశాలతో వేగం పుంజుకున్న అభివృద్ధి పనులు
- నిత్యం పర్యవేక్షిస్తున్న ఎంపీపీ మార్నేని
- సీఎంను ఆహ్వానించేందుకు ప్రజాప్రతినిధుల కృషి



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు



ఆలయ ఆవరణలో సాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు

బ్రహ్మోత్సవాలకు
ఐనవోలు మల్లన్న ముస్తాబు

ఐనవోలు, జనవరి02: రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రాల్లో ఒకటైన ఐనవోలు మల్లికార్జున స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలకు వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారి దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించింది. అందులో భాగంగా నే ఇటీవల ఎమ్మెల్యే అరూరి రమేశ్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి హాజరై జాతర ఏర్పాట్లపై ఉన్నత అధికారులకు దిశానిర్దేశం చేశారు. సూచనలు, సలహాలు ఇచ్చారు. మౌలిక వసతుల కల్పనకు ఉప ముఖ్యమంత్రి, కలెక్టర్, కలసి సుమారుగా రూ. కోటి నిధులను మంజూరు చేశారు.

అభివృద్ధి, మౌలిక వసతులు

బ్రహ్మోత్సవాల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించింది. సుమారు రూ. కోటి నిధులతో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణాలను చేపట్టింది. భక్తుల సౌక ర్యార్థం తాత్కలికంగా 60 టాయిలెట్లను, నూతన సులభ్ కాంప్లెక్స్‌ను, డ్రెసింగ్ రూం లు, స్నాన ఘట్టాలను నిర్మించారు. నూతన విద్యుత్ లైన్లను ఏర్పాటు చేశారు. తాగు నీరు, వాడకపు నీరు కోసం ఆలయం చుట్టూ పక్కలనున్న రైతుల నుంచి బోర్లు, బావు లను లీజుకు తీసుకోవడంతో పాటు మున్సిపాటి నుంచి వాటర్ టాంకర్లను ఏర్పాటు చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఆలయ ఆవరణ చుట్టూ 14 ఎకరాల్లో ప్రహరీని నిర్మిస్తున్నారు. ఎర్ర రాతితో చేపట్టిన ప్రహరీ నిర్మాణ పనులు ఇప్పటికే తుదిదశకు చేరుకున్నాయి. ఆలయానికి ఉన్న మూడో కాకతీయ కీర్తితోరణాన్ని పునర్నిర్మిస్తున్నారు.

స్థానిక ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు దగ్గరుండి ఆయా పనులను ఎప్పుటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జనవరి10లోగా పనులను పూర్తి చేసే దిశగా అధికారులు పనులు వేగవంతం చేస్తున్నారు.

మేడారం జాతరతో పెరుగనున్న భక్తుల రద్దీ..

ప్రపంచంలోని అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క, సారలమ్మల జాతరకు వెళ్లే సమయంలో కానీ, తిరిగి వచ్చే సమయంలో కానీ ఐనవోలు మల్లన్నను దర్శించుకోవడాన్ని భక్తులు ఆనవాయితీగా పాటిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత జాతర కన్నా ఈసారి భక్తుల రద్దీ పెరగనుంది. బ్రహ్మోత్సవాలకు సీఎం కేసీఆర్‌ను తీసుకువచ్చేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారు.

జాతరకు వచ్చే దారులివే..

వరంగల్ నుంచి వచ్చే భక్తులు తహసీల్దార్ కార్యాలయం ముందు నుంచి బైపాస్ రోడ్డు ద్వారా పాతశాల వెనక భాగం వాహనాలు పార్కింగ్ చేసి కాలినడకన రావాలి. స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి వయా కూనూర్, గర్మిళ్లపెల్లి మార్గం ద్వారా వచ్చే భక్తులకు తాటి వనం వద్ద వాహనా లను పార్కింగ్ చేసి కాలినడక ద్వారా ఆలయ ప్రవేశం చేయాలి. పెద్దపెండ్యాల నుంచి వచ్చే భక్తులు వెంకటాపురం రోడ్డు గుడి సమీపంలో వాహనాలను పార్కింగ్ చేసి కాలినడక ద్వారా తెలంగాణ తల్లి సెంటర్ నుంచి రావాలి. తిమ్మాపురం క్రాస్ నుంచి వయా సింగారం, కొండపర్తి గ్రామాల నుంచి వచ్చే భక్తులు సబ్ స్టేషన్ దగ్గర వాహనాలను పార్కింగ్ చేసి ఆలయంలో ప్రవేశించాలి. ఆర్టీసీ బస్సుల ద్వారా వ చ్చి న భక్తు లు కూడా తెలంగాణ తల్లి సెంటర్ వద్ద బస్సు దిగి కాలినడకన ఆలయానికి రావాలి.



టీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై, టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే మల్లికార్జున స్వామి ఆలయం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. భక్తులకు మౌలిక వసతులను కల్పిస్తున్నాం. ఆలయ అభివృద్ధికి స హకరిస్తున్న సీఎం కేసీఆర్, ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఎమ్మెల్యే అరూరి రమేశ్, మేయర్ నన్నపునేని నరేందర్, కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు.

- ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు


ఆలయాభివృద్ధికి కృషి చేస్తున్న వారికి కృతజ్ఞతలు



మల్లికార్జునస్వామి దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపిస్తున్న ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఎమ్మెల్యే అరూరి రమేశ్, ఎంపీ పసునూరి దయాకర్, ఎంపీపీ మార్నేని రవీందర్‌రావుకు కృతజ్ఞతలు. అందరి స హకారంతో బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహి స్తాం.

- గజ్జెల్లి శ్రీరాములు, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్

ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు



భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రభుత్వ, దాతల సహకారంతో మెరుగైన వసతులను కల్పిస్తున్నారు. అందరి సహాయ సహకారలతో బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం.

- ఐనవోలు ఆలయ ఇన్‌చార్జి ఈవో సదానందం

ఆలోచనే పెట్టుబడి..

అధికంగా దిగుబడి..!



అరటిగోలకు పాలిథీన్‌కవర్

- ఆరుతడి పంటల్లో మేటి
- ఉమ్మడి జిల్లాకు స్వీట్‌కార్న్ పరిచయం
- ప్రభుత్వ సబ్సిడీతో ముందుకు
- నిరుద్యోగాన్ని జయించిన రైతు వైకుంఠం..
- జాతీయ స్థాయిలో గుర్తింపు

దామెర : ఉన్నత చదువులు చదివాడు.. ఉద్యోగ అన్వేషణలో విఫలమయ్యాడు.. అయినా ఏదో సాధించాలనే తపన.. పదిమందిలో ప్రత్యేకంగా నిలవాలన్న ఆరాటం.. ఆ యువకుడిని లక్ష్యం వైపు నడిపిచింది. ఉద్యోగం రాలేదని నిరుత్సాహ పడకుండా ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాడు.. తనకున్న వ్యవసాయ భూమిలో ఆరుతడి పంటలతో లాభాల సేద్యం చేస్తున్నారు దామెర మండలం ఊరుగొండ గ్రామానికి చెందిన యువ రైతు వైకుంఠం. ప్రభుత్వమందించే ప్రోత్సాహకాలు, రాయితీని సద్వినియోగం చేసుకున్నారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పంటలను పండించి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నాడు. వరంగల్ రూరల్ జిల్లా దామెర మండలంలోని ఊరుగొండ గ్రామానికి చెందిన ఈ రైతు ఇంటర్మీడియట్ చదివి ఎస్‌డీఎల్‌సీఈలో డిగ్రీ పూర్తి చేశాడు. ఆ తరువాత కాకతీయ యూనివర్సిటీలో ఓ ప్రొఫెసర్ వద్ద కారు డ్రైవర్‌గా పని చేశారు. ఈ క్రమంలో తన ఆలోచనకు పదును పెట్టాడు. ఊరుగొండ-పసరగొండ మూలమలుపు వద్ద తనకున్న రెండెకరాలన్నర వ్యవసాయ భూమిలో పంటలు పండించాలని భావించాడు. అరటి, మొక్కజొన్న, పసుపు, వరి, క్యారెట్, క్యాబేజీ, కంది తదితర పంటలను పండిస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.



ఆలుగడ్డ పంటకోసం..

ఆలుగడ్డ(పొటాటో)ను పండించిన ఈ రైతు ఆధునిక పద్ధతుల్లో మరిన్ని లాభాలను అర్జించేందుకు హిమాచల్ ప్రదేశ్ సీమ్లాకు వెళ్లాడు. అక్కడ ఆలుగడ్డ పండించడంలో పాటిస్తున్న మెళకువలను తెలుసుకున్నాడు. అప్పటి నుంచి ఎటువంటి నష్టం రాకుండా ఆలుగడ్డ పంటను పండిస్తున్నాడు.

అరటిలో మేటి..

అరటిని పండించడంలో రైతు వైకుంఠం ఆరితేరాడు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు పాటిస్తూ అధిక లాభాలను అర్జించడం, మేలు రకమైన అరటిని పండించేందుకు నూతన విధానాలతో ముందుకు సాగుతున్నాడు. గతంలో లోకల్‌వెరైటీగా ఉన్న నాంథెడ్ రకాన్ని తీసుకుని అరటిని పండించాడు. తక్కువలాభం రావడంతో 2006 సంవత్సరంలో టిష్యూ కల్చర్‌తో అరటిని పండించాడు. దీంతో అరటి మొక్క ఎదగడమే కాకుండా అరటిగేల కూడా పాలిథీన్‌కవర్లు కప్పి అరటికాయకు మచ్చలు రాకుండా చర్యలు తీసుకున్నాడు. దీంతో రంగు కూడా మారడంతో మార్కెట్‌లో భలే గిరాకీ పలుకుతోంది.



అరటి తోట

బెడ్‌సిస్టంపై అరటి పంట పండించేందుకు కృషి

హార్టికల్చర్ అధికారుల ప్రోత్సాహంతో జాతీయ అరటి ఫెస్టివల్ పాల్గొనేందుకు ఈ సంవత్సరం జులై 20న తమిళనాడు రాష్ట్రంలోని తేనికి, గతేడాది జనవరి నెలలో కూరగాయలసాగు, గ్రీన్‌హౌస్‌పై ఢిల్లో జరిగిన సదస్సుకు వైకుంఠం వెళ్లాడు. అక్కడ ఉన్న పరిస్థితులను అర్థం చేసుకుని వచ్చే సంవత్సరం అరటిపంటను కూడా బెడ్‌సిస్టంపై పండించేందుకు సిద్ధమవుతున్నాడు.

మొక్కజొన్న-స్వీట్‌కార్న్

మొక్కజొన్న పంటను చాలామంది రైతులు పండిస్తారు. అవేమీ పట్టించుకోకుండా యువ రైతు వైకుంఠం 2011లో రోడ్డుపై కంకులను కాల్చి అమ్ముతుండడాన్ని గమనించాడు. వంశీ ఆగ్రోస్ తయారు చేసిన సింజెంటా షుగర్-75 రకం తీసుకుని తన పంట చేలో పండించాడు. వాటిని రోడ్డుపై కాల్చి అమ్మగా మొదట్లో వాటిని కొనేవారే కరువయ్యారు. ఈ నేపథ్యంలో కంకులను ఉడకబెట్టి కాల్చి అమ్మడం మొదలు పెట్టాడు. వరంగల్-ఏటూరునాగారం, భూపాలపల్లి తదితర ప్రాంతాలకు వెళ్లే వాహనదారులు, పాదచారులు, ప్రయాణికులు రూ.10కి ఒక స్వీట్‌కార్న్ కొనుగోలు చేసుకుని తింటూ వెళ్లిపోతుండేవారు. నెల రోజుల్లోనే వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, భూపాలపల్లి, జనగామ వంటి ప్రాంతాలకు స్వీట్‌కార్న్ పరిచమైంది. వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు వైకుంఠం వద్దకు వచ్చి స్వీట్‌కార్న్ విషయమై తెలుసుకుని పంటను పండించి మార్కెట్‌కు తరలించి ఆర్థికంగా ఎదిగారు. రెండెకరాలకు రూ.40 వేల పెట్టుబడి పెడితే లాభం రూ.1.10లక్షల లాభాన్ని ఆర్జించారు ఒక్కో రైతు.

మొక్కజొన్నలో - పసుపు అంతరపంట

మొక్కజొన్న పండించేందుకు అంతరపంటగా పసుపును సాగు చేస్తున్నాడు. పంటల మార్పిడితో మొదటగా మొక్కజొన్న చేతికి వస్తుంది. ఆతర్వాత పసుపు పంట చేతికి వస్తుందని రైతు ధీమా వ్యక్తం చేస్తున్నాడు. ప్రస్తుతం పసుపును బెడ్‌సిస్టంపై పండిస్తున్నాడు. తానే స్వయంగా వరంగల్‌లో తయారు చేయించి ఎకరానికి రూ.లక్ష లాభాన్ని అర్జిస్తున్నాడు.

అంతర పంటగా కంది- క్యారెట్‌సాగు..

ప్రభుత్వం ఇచ్చే 90శాతం సబ్సిడీతో విత్తనాలను కొనుగోలు చేసి అంతర పంటగా కందిని క్యారెట్‌ను పండిస్తున్నాడు. వరిలో శ్రీపద్ధతి ద్వారా వరి పంటను పండించడం గమనార్హం శ్రీసాయి రైతు మిత్ర సంఘంలో సభ్యుడైన ఈ రైతు హార్వేస్టర్(వరికోత మిషన్) ప్రభుత్వం నుంచి 50శాతం సబ్సిడీ పొంది ఆ పరికరాన్ని కూడా వినియోగిస్తున్నాడు.



సబ్సిడీపై క్యాబేజీ..

ప్రభుత్వం అందిస్తున్న 50శాతం సబ్సిడీతో క్యాబేజీ విత్తనాలను కొనుగోలు చేసి తన పంటపొలంలో పండిస్తున్నాడు. ఎకరానికి రూ.35 నుంచి 40వేల పెట్టుబడి పెడితే ఖర్చులు పోను రూ.70వేలవరకు లాభం పొందుతున్నాడు.



క్యాబేజీ పంట

ప్రభుత్వ ప్రోత్సాహకం

ఆరుతడి పంటలను పండిస్తున్న వైకుంఠంను ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోంది. వ్యవసాయశాఖ జేడీఏ ఉషారాణి, హరికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ సునిత, ఉమారెడ్డి సూచనలతో పంటలను పండించడంలో మేటిగా నిలుస్తూ తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. అప్పటి కలెక్టర్ వాకాటి కరుణ సైతం వైకుంఠం చేస్తున్న వ్యవసాయాన్ని మెచ్చుకుని ప్రభుత్వ పరంగా రెండు ఆవులను అందజేసింది.

ఉమ్మడి జిల్లా ఆదర్శరైతు అవార్డు

ఉమ్మడి జిల్లాలైన వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగామ, భూపాలపల్లి, మహబూబాబాద్‌ల ఆదర్శ రైతుగా చెల్పూరి వైకుంఠంను ప్రభుత్వ గుర్తించింది. ఈ మేరకు2016 సంవత్సరం డిసెంబర్ 24వ తేదీన హైదరాబాద్‌లో వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా ఆదర్శ రైతు అవార్డును వైకుంఠం అందుకున్నారు.



అప్పటి కలెక్టర్ వాకాటి కరుణ అందించిన ఆవుతో వైకుంఠం



ఆధునిక పద్ధతులు పాటిస్తే లాభాలు

ప్రభుత్వం విత్తనాలు, పరికరాలపై ఇచ్చే సబ్సిడీలను వినియోగించుకుంటున్నా. పంటకు తెగుళ్లు సోకితే వెంటనే శాస్త్రవేత్తలు, అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా. సేంద్రియ ఎరువులతో అధిక లాభాలు వస్తున్నాయి. పంటల మార్పిడి, మెళకువలను పాటిస్తే ఎంతో మంచిది. సీఎం కేసీఆర్ స్ఫూర్తితో వరంగల్ ఉమ్మడి జిల్లా ఆదర్శ రైతు అవార్డును అందుకున్నా. బెడ్‌సిస్టంను ప్రతీ రైతు పాటిస్తే అధిక దిగుబడులు, లాభాలను పొందవచ్చు.

- చెల్పూరి వైకుంఠం (రైతు-ఊరుగొండ)





ఐనవోలు: మల్లికార్జునస్వామి



మల్లికార్జునస్వామి ఆలయ ప్రాంగణం





ఐనవోలు: మినరల్ వాటర్ ప్లాంట్

- రూ.లక్షల నిధులతో మౌలిక సదుపాయాలు..
- సీసీ కెమెరాలతో జాతర పర్యవేక్షణ
- రాతి ప్రహరీ, కళాతోరణం నిర్మాణంతో ఆలయానికి కొత్త శోభ
- ఉపముఖ్యమంత్రి కడియం ఆదేశాలతో వేగం పుంజుకున్న అభివృద్ధి పనులు
- నిత్యం పర్యవేక్షిస్తున్న ఎంపీపీ మార్నేని
- సీఎంను ఆహ్వానించేందుకు ప్రజాప్రతినిధుల కృషి



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు



ఆలయ ఆవరణలో సాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు

బ్రహ్మోత్సవాలకు

ఐనవోలు మల్లన్న ముస్తాబు

ఐనవోలు, జనవరి02: రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రాల్లో ఒకటైన ఐనవోలు మల్లికార్జున స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలకు వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారి దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించింది. అందులో భాగంగా నే ఇటీవల ఎమ్మెల్యే అరూరి రమేశ్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి హాజరై జాతర ఏర్పాట్లపై ఉన్నత అధికారులకు దిశానిర్దేశం చేశారు. సూచనలు, సలహాలు ఇచ్చారు. మౌలిక వసతుల కల్పనకు ఉపముఖ్యమంత్రి, కలెక్టర్, కలసి సుమారుగా రూ. కోటి నిధులను మంజూరు చేశారు.

అభివృద్ధి, మౌలిక వసతులు

బ్రహ్మోత్సవాల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించింది. సుమారు రూ. కోటి నిధులతో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణాలను చేపట్టింది. భక్తుల సౌక ర్యార్థం తాత్కలికంగా 60 టాయిలెట్లను, నూతన సులభ్ కాంప్లెక్స్‌ను, డ్రెసింగ్ రూం లు, స్నాన ఘట్టాలను నిర్మించారు. నూతన విద్యుత్ లైన్లను ఏర్పాటు చేశారు. తాగు నీరు, వాడకపు నీరు కోసం ఆలయం చుట్టూ పక్కలనున్న రైతుల నుంచి బోర్లు, బావు లను లీజుకు తీసుకోవడంతో పాటు మున్సిపాటి నుంచి వాటర్ టాంకర్లను ఏర్పాటు చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఆలయ ఆవరణ చుట్టూ 14 ఎకరాల్లో ప్రహరీని నిర్మిస్తున్నారు. ఎర్ర రాతితో చేపట్టిన ప్రహరీ నిర్మాణ పనులు ఇప్పటికే తుదిదశకు చేరుకున్నాయి. ఆలయానికి ఉన్న మూడో కాకతీయ కీర్తితోరణాన్ని పునర్నిర్మిస్తున్నారు.

స్థానిక ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు దగ్గరుండి ఆయా పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జనవరి10లోగా పనులను పూర్తి చేసే దిశగా అధికారులు పనులు వేగవంతం చేస్తున్నారు.

మేడారం జాతరతో పెరుగనున్న భక్తుల రద్దీ..

ప్రపంచంలోని అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క, సారలమ్మల జాతరకు వెళ్లే సమయంలో కానీ, తిరిగి వచ్చే సమయంలో కానీ ఐనవోలు మల్లన్నను దర్శించుకోవడాన్ని భక్తులు ఆనవాయితీగా పాటిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత జాతర కన్నా ఈసారి భక్తుల రద్దీ పెరగనుంది. బ్రహ్మోత్సవాలకు సీఎం కేసీఆర్‌ను తీసుకువచ్చేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారు.

జాతరకు వచ్చే దారులివే..

వరంగల్ నుంచి వచ్చే భక్తులు తహసీల్దార్ కార్యాలయం ముందు నుంచి బైపాస్ రోడ్డు ద్వారా పాఠశాల వెనక భాగం వాహనాలు పార్కింగ్ చేసి కాలినడకన రావాలి. స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి వయా కూనూర్, గర్మిళ్లపెల్లి మార్గం ద్వారా వచ్చే భక్తులకు తాటి వనం వద్ద వాహనా లను పార్కింగ్ చేసి కాలినడక ద్వారా ఆలయ ప్రవేశం చేయాలి. పెద్దపెండ్యాల నుంచి వచ్చే భక్తులు వెంకటాపురం రోడ్డు గుడి సమీపంలో వాహనాలను పార్కింగ్ చేసి కాలినడక ద్వారా తెలంగాణ తల్లి సెంటర్ నుంచి రావాలి. తిమ్మాపురం క్రాస్ నుంచి వయా సింగారం, కొండపర్తి గ్రామాల నుంచి వచ్చే భక్తులు సబ్ స్టేషన్ దగ్గర వాహనాలను పార్కింగ్ చేసి ఆలయంలో ప్రవేశించాలి. ఆర్టీసీ బస్సుల ద్వారా వ చ్చి న భక్తు లు కూడా తెలంగాణ తల్లి సెంటర్ వద్ద బస్సు దిగి కాలినడకన ఆలయానికి రావాలి.

టీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై, టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే మల్లికార్జున స్వామి ఆలయం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. భక్తులకు మౌలిక వసతులను కల్పిస్తున్నాం. ఆలయ అభివృద్ధికి స హకరిస్తున్న సీఎం కేసీఆర్, ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఎమ్మెల్యే అరూరి రమేశ్, మేయర్ నన్నపునేని నరేందర్, కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు.

- ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు


ఆలయాభివృద్ధికి కృషి చేస్తున్న వారికి కృతజ్ఞతలు



మల్లికార్జునస్వామి దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపిస్తున్న ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఎమ్మెల్యే అరూరి రమేశ్, ఎంపీ పసునూరి దయాకర్, ఎంపీపీ మార్నేని రవీందర్‌రావుకు కృతజ్ఞతలు. అందరి స హకారంతో బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహి స్తాం.

- గజ్జెల్లి శ్రీరాములు, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్

ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు



భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రభుత్వ, దాతల సహకారంతో మెరుగైన వసతులను కల్పిస్తున్నారు. అందరి సహాయ సహకారలతో బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం.

- ఐనవోలు ఆలయ ఇన్‌చార్జి ఈవో సదానందం

Find the value of 13_{c_r}?



10th Class MATHS SPECIAL

K. Kumar
Sr. Faculty,
Hyd
94929 56214



BINOMIAL THEOREM

Introduction: -

→ n is a positive integer than $(x+a)^n = n_{c_0}x^n + n_{c_1}x^{x-1}a + n_{c_2}x^{x-2}.a^2 + \cdots \ldots\ldots nc_r x^{x-2}\cdot a^2 + \cdots.+n_{c_n a^2}$

→ The expansion of $(x+a)^n$ contains $(x+1)$ terms

→ In the expansion the coefficients $n_{c_0}, n_{c_1}, n_{c_2}$ .....x_{c_n} are called binomial coefficients and these are simply denoted by c_0, c_1, c_2 ....c_n

→ $T_{r+1} = n_{c_r}\, x^{n-r}\, a^r$

→ Middle terms in the expansion of $(x+a)^n$:

→ If n is even then $\left(\frac{n}{2}+1\right)^{th}$ the term is middle term

→ If n is added then $\left(\frac{n+1}{2}\right)^{th}$ and $\left(\frac{n+3}{2}\right)^{th}$ terms are middle terms

→ If $|x| < 1$ then

(i) $(1+x)^{-1} = 1 - x + x^2 - x^3 - x^4 + \ldots\ldots + (-1)^r x^r + \ldots\ldots$

(ii) $(1-x)^{-1} = 1 + x + x^2 + x^3 + \ldots\ldots + x^r$

(iii) $(1+x)^{-2} = 1 - 2x + 3x^2 - 4x^3 + \ldots\ldots + (-1)^r (r+1)x^r \ldots$

(iv) $(1-x)^{-2} = 1 + 2x + 3x^2 + 4x^3 + \ldots (r+1)x^2 + \ldots$

→ If x is real number such a that $-|x| < 1$ and p q are positive integers then

(i) $(1+x)\frac{p}{q} = 1 + \frac{p}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots + p(p-q)\ldots\ldots(p-(r-1)q)\left(\frac{x}{q}\right)^r + \cdots\infty$

(ii) $(1-x)^{\frac{p}{q}} = 1 - \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \ldots\frac{(-1)^r p(p-q)}{r!}\ldots\frac{(p-(r-1)q)}{r1}\left(\frac{x}{q}\right)^r \ldots\ldots\infty$

(iii) $(1+x)\frac{-p}{q} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + p\frac{(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots.\infty$

(iv) $(1+x)\frac{-p}{q} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots.+ \frac{p(p+q)\ldots(p+(r-1)q)}{r!}\left(\frac{x}{q}\right)^2 + \cdots\infty$

2 Marks

1) If 22 $_{cr}$ is the largest binomial coefficient in the expansion of $(1+x)^{22}$. Find the value of 13 $_{cr}$

Sol: - n = 22 or an even number

[largest binomial coefficient is $^n c_{\frac{n}{2}}$]

i.e., 22 c = 22_{cr}

$\frac{2\not{2}^{11}}{\not{2}_1}$

22 c_{11} = 22 $_{cr}$

$[n_{c_r} = n_{c_s}\ then\ [r = s]]$ $\boxed{11 = r}$

∴ value of $13_{c_{11}} = 13_{c_2} = \frac{13\times 1\not{2}^6}{\not{2}_1\times 1} = 78$

Value of $13_{c_{11}} = 78$

2) Find the no of terms in the expansion of $(2x+3y+z)^7$

Sol: The no of terms in expansion

$(2x+3y+z)^7 = \frac{(n+1)(n+2)}{2} = \frac{(7+1)(7+2)}{2} = 4\times 9 = 36$

∵The no of terms is $(x+y+z)$ is $\frac{(n+1)(n+2)}{2}$

3) Find the set of values of x for which (i) $(2+3x)\frac{-2}{3}$ is valid

Sol: - Given $(2+3x)\frac{-2}{3} = 2\frac{-2}{3}\left[1+\frac{3n}{2}\right]^{\frac{-3}{2}}$ here $x = \frac{3x}{2}$

[Binomial expansion is valid $|x| < 1$]

$\therefore \left|\frac{3x}{2}\right| < \Rightarrow |x| < \frac{2}{3} \Rightarrow -\frac{2}{3} < x < \frac{2}{3}$

∴ For $x \in \left(-\frac{2}{3},\frac{2}{3}\right)$ the given expansion is valid

4) Find the middle terms in the expansion of $\left(\frac{3x}{7}-2y\right)^{10}$

Sol: Given $\left(\frac{3x}{7}-2y\right)^{10}$ n = 10

If n is even middle term is $\frac{T_n+2}{2} = \frac{T_{10}+2}{2} = \frac{I_{12}}{2}T_6$

$T_{r+1} = n\left(r^{x^{n-2}}a^r\right) = T_6 = T_5 + 1$

$= {}^{10}C_5\left[\frac{3x}{7}\right]^{10-5}(-2y)^5 = {}^{10}C_5\left(\frac{3x}{7}\right)^5(-2)^5y^5$

$= {}^{10}C_5\left(\frac{3}{7}\right)^5(-2)x^5y^5$

5) Find the term independent in x in the expansion of $\left(\frac{2x}{5}\right)^2 + \left(\frac{2x^2}{5}+\frac{15}{4x}\right)^9$

Sol: Given $\left(\frac{2x^2}{5}+\frac{15}{4x}\right)^9$

Here $n = 9, p = 2, q = 1 => r = \frac{(9)(2)}{2+1} = 6$

$T_{r+1} = T_{6+1} = 9_{C_6}\left(\frac{2}{5}\right)^3\left(\frac{15}{4}\right)^6$

$T_{r+1} = T_{6+1} = T_7$ is the term independent of x

6) Prove that $C_9 + 2C_1 + \Delta C_2 + 8C_3 + \ldots. + 2nc_n = 3^n$

Sol: We have $(1+x) = C_9 + C_1x + C_2x^2 + \ldots. + C_nx^n$

Put $x = 2$

$(1+2)^n = C_0 + C_12 + C_22^2 + \ldots\ldots.. + C_n2^n$

$\therefore C_0 + 2C_1 + 4C_2 + \ldots\ldots. + 2nC_n = 3^n$



7) If $(1 + x + x2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots..+a_{2n}x^{2n}$

Then find the value of $a_0 + a_2 + a_4 + \cdots..+a_{2n}$

Sol: Let $(1+x+x^2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots..+a_{2n}x^{2n}$ .... (1)

Put $(x-1)$ in equal (1) we get

$3^n = a_0 + a_1 + a_2 + \ldots..+a_{2n\to}\ldots\ldots\ldots..(2)$

Put x = -1 in equation (1) we get

$1 = a_u - a_1 - a_3 + \ldots..+a_{2n}\ldots\ldots\ldots(3)$

Adding 2 and 3 we get $3^n + 1 = 2(a_0 + a_2 + \cdots.+a_{2n})$

$\therefore a_0 + a_2 + \cdots.+a_2 = \frac{3^n+1}{2}$

8) Find the remainder when 2 · ^{2013} is divided by 17

Sol: $2^{2013} = (2^A)^{503}\cdot 2$

$= (17-1)^n\cdot 2$ where n = 503

$= ({}^nC_0\,17^n - {}^nC_1\,17^{n-1} + {}^nC_2\,17^{n-2}\ldots\ldots + {}^nC_{n-1}\,17\text{-}1)\,.\,2$

$= 2[{}^nC_0\,17^n - {}^nC_1\,17^{n-1} + {}^nC_2\,17^{n-2} - \ldots\ldots + {}^nC_{n-1}{}^{17})\text{-}2$

$= 17[2({}^nC_0\cdot 17^{n-1} - {}^nC_1\,17^{n-2}\ldots.. + {}^nC_{n-1}\,17)]\text{-}2$

= 17q -2 where q is integer

= 17q - 17 + 17 -2 = 17 (q - 1) +15

∴ Remainder = 15

9) If the coefficient of (2r + 4)th term and (3r + 4) th term in expansion of $(1+x)^{21}$ are equal then find r

Sol: Given expansion is $(1+x)^{21}$

Coefficient of T_{r+1} is 21_{Cr} Now the coefficient of (2r + 4)th term 21 C_{2r} + 3.Now the coefficient of (3r+4) th term 21 C_{3r} +3 given coefficient are casual

→ $^{21}C_{22}$ = 21 C_{3r} + 3

2r + 3 = 3r + 3 (or) (2r + 3) + (3r + 3) = 21

r = 0 (or) 5r = 5

r = 3 ∴ r = 3

7 Marks

1) If $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$ then find the value of $x^2 + 4x$

Sol: Given that $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$

multiplying with s on both sides we get

$3x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^2} + \frac{3.5.7.9}{4!3^5} + \ldots\ldots$

$x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^3} + \frac{3.5.7.9}{4!3^4}$

$x = \frac{3.5}{2!} + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots$

Adding $1 + \frac{3}{11}$ on both sides we get

$1 + \frac{3}{11} + x = 1 + \frac{3}{2!}\left(\frac{1}{3}\right) + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots. \ldots\ldots\infty$

R.H.S is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{r}{q}\right) + \cdots$

Where P = 3 +q =5 → q = 2 and $\frac{x}{q} = \frac{1}{3} \to x = \frac{2}{3}$

$\because 1 + \left(\frac{px}{q}\right)\frac{p}{1!} + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots(1+x)\frac{-P}{q}$

$\therefore 1 + \frac{3}{1!} + x = \left(1\frac{-2}{3}\right)^{-3/2} = \left(\frac{1}{3}\right)^{-3/2} = (3)^{3/2}$

2) If $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$ then find $3x^2 + 6x$

Sol: Given $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$

Adding 1 on both sides

$\to 1 + x = 1 + \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots$

$\to 1 + x = 1 + \frac{1}{1}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right)^2 + \cdots$

$\to 1 + \frac{1}{1!}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right) + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{P(P+Q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1, P + q = 3, → q=2 and $\frac{x}{q} = \frac{1}{5} \to x = \frac{2}{5}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)\frac{-P}{q}$

$\therefore 1 + \frac{P}{1!}x = \left(1 - \frac{2}{5}\right)^{\frac{-1}{2}} = \left(\frac{3}{5}\right)^{\frac{-1}{2}}$

$1 + x = \frac{5}{3}$ Now squaring on both sides

$\to (1+x)^2 = \left(\left(\frac{5}{3}\right)^{\frac{1}{2}}\right) \to 1 + x^2 + 2x = \frac{5}{3}$

$\to x^2 + 2x = \frac{5}{3} - 1 \to x^2 + 2x = \frac{2}{3}$

$\to 3x^2 + 6x = 2$

3) Find the sum of the infinite series $\frac{7}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots\right]$

Sol: $1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots = 1 + \frac{1}{1!}\left[\frac{1}{100}\right] + \frac{1.3}{2!}\left[\frac{1}{100}\right]^2 + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1 , p+q =3, q= 2 and $\frac{x}{q} = \frac{1}{100}$

$\to x = \frac{9}{100} = \frac{2}{100}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)\frac{-D}{q}$

$1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots = \left[1 - \frac{2}{100}\right]^{\frac{-1}{2}}$

$= \left[\frac{98}{200}\right]^{\frac{-1}{2}} = \left[\frac{49}{50}\right]^{\frac{-1}{2}} = \left[\frac{50}{49}\right]^{\frac{1}{2}} = \frac{5\sqrt{3}}{7}$

$\therefore \frac{1}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots\right] = \frac{7}{5}\cdot\frac{5\sqrt{2}}{7} = \sqrt{2}$

4) If the coefficients are 4 consecutive terms in expansion of $(1+x)^n$ are a_1, a_2, a_3, a_4 respectively then show that $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

Sol: Let $T_r\ T_{r+1}\ T_{r+2}\ T_{r+3}$ are 4 consecutive terms in expansion of $(1+x)^n$

Given a_1, a_2, a_3, a_4 are coefficients of 4 consecutive terms in $(1+x)^n$ respectively

Let $a_1 = {}^nC_r\cdot a_2 = {}^nC_r\cdot a_3 = {}^nC_{r+1}\cdot a_4 = C_{r+2}$

LHS = $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4}$

$\frac{a_1}{a_1\left[1+\frac{a_2}{a_1}\right]} + \frac{a_3}{a_3\left(1+\frac{a_4}{a_3}\right)} = \frac{1}{1+\frac{{}^nC_{r+2}}{{}^nC_{r+1}}} = \frac{1}{\frac{1+n-x+1}{2}} =$

$\frac{1}{\frac{1+n-(x+2)+1}{x+2}}$

$\frac{1}{\left[\frac{r+n-r+1}{r}\right]} + \frac{1}{\left[\frac{(r+2)+n-(r+2)+1}{r+2}\right]} = \frac{r}{n+1} + \frac{r+2}{n+1} = \frac{r+r+2}{n+1}$

$= \frac{2r+2}{n+1} = \frac{2(r+1)}{n+1}$

R.H.S = $\frac{2a_2}{a_2+a_3} = \frac{2a_2}{a_2\left[1+\frac{a_3}{a_2}\right]} = \frac{2}{1+\frac{{}^nc_r+1}{{}^nc_r}} = \frac{2}{1+\frac{n-(r+1)+1}{r+1}}$

$= \frac{2}{\frac{r+1+n-r-1+1}{r+1}} = \frac{2(r+1)}{n+1} = LHS$

$\therefore \frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

5) If the 2nd and 4th terms is the expansion of $(a+x)^n$ are respectively 240, 720, 1080 find a, x, n

Sol: Given expansion = $(a+x)^n$ general term is

$T_{r+1} = {}^nC_r\,a^{n-r}x^x$

2nd term = $T_2 = T_{1+1} = {}^nC_1\,a^{(n-1)}x^x = 240$ ....(1)

3rd term = $T_3 = T_{2+1} = {}^nC_2\,(a)^{n-2}(x)^2 = 720$ ....(2)

4th term = $T_4 = T_{3-1} = {}^nC_3\,(a)^{n-3}(x)^3 = 1080$ ....(3)

Now $\frac{(ii)}{(i)} \to \frac{n_{c_2}}{n_{c_1}} \times \frac{a^{n-2}}{a^{n-1}x} = \frac{720}{240} = 3$

$\to \frac{n-1}{2}\times a^{-1}\times x = 3\left[\frac{n-1}{2}\right]\left(\frac{r}{a}\right) = 3$

$\to \frac{x}{a} = \frac{6}{n-1}\ldots.(iv).\ \frac{{}^nc_r}{{}^nc_{r-1}} = \frac{n-r+1}{r}$

Now $\left(\frac{iii}{ii}\right) \Rightarrow \frac{{}^nc_3a^{n-3}}{{}^nc_2a^{n-2}} = \frac{1080}{720} = \frac{3}{2} \Rightarrow \frac{n-2}{3}\times a^1$

$xx = \frac{3}{2} \Rightarrow \left[\frac{n-2}{3}\right]\times\left[\frac{x}{a}\right] = \frac{3}{2}$

$\frac{x}{a} = \frac{9}{2(n-2)}\ldots\ldots.(v)$

Equating both values (iv)and (v)

$\frac{6}{n-1} = \frac{a}{2(n-2)} \Rightarrow \frac{2}{n-1} = \frac{s}{2(n-2)} \Rightarrow 7n - 8 - 3 \Rightarrow n - 5$

$From\ (iv)\frac{-x}{a} = \frac{6}{5-1} \Rightarrow \frac{x}{a} = \frac{6}{4} = \frac{3}{2} \Rightarrow x = \frac{3a}{2}\ldots(vi)$

Substitute x values in equally (i)

$S_{C_1}(a)57\left[\frac{39}{2}\right] = 240$

$a^5 = 32 \Rightarrow a^5 = 2^5$

$\therefore a = 2$

Substitute $a = 2$ in equation (vi)

$\Rightarrow x = \frac{6}{2} = 3$ $\therefore a = 2, x = 3, n = 5$

Practice questions:

6) The coefficient of rth , (r+1)th and (r+2)rd term is the expansion of $(1+x)^n$ are in A.P then ST $n^2 - (4r+1)n + 4r^2 - 2 = 0$

7) If n is positive integer prove that $\sum_{r=1}^{n} r^3\left(\frac{n_{c_r}}{n_{c_{r-1}}}\right)^2 = \frac{n(x-1)^2(x+2)}{12}$

8) If the coefficient of x^{10} in the expansion of $\left(ax^2 + \frac{1}{bx}\right)^{11}$ is equal to the coefficient of x^{-10} in the expansion of $\left(ax = \frac{1}{bx^2}\right)^{11}$ and the relation between a and b are real numbers

భూ ఘనులు..!



- సర్కారు భూములను తమ భూములుగా చూపిన ఘనాపాటీలు
- రికార్డులు మార్చకుండానే రుణాలు పొందిన వైనం
- భూ రికార్డుల ప్రక్షాళనతో వాస్తవాలు వెలుగులోకి
- జిల్లాలో ప్రభుత్వ భూములు 85,812 ఎకరాలుగా గుర్తింపు
- సర్కారు ఆస్తుల పట్టికలో జిల్లాకు 3వ స్థానం

వరంగల్ రూరల్ జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ : గీసుకొండ మండలంలోని గొర్రెకుంట గ్రామంలో 2,600 ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నట్లుగా రెవెన్యూ రికార్డుల్లో ఉంది. అయితే, భూరికార్డుల ప్రక్షాళనలో భాగంగా రెవెన్యూ బృందాలు ఆ గ్రామాన్ని పరిశీలించగా, సగానికి పైగా భూములు వ్యక్తిగత అవసరాల కోసం వాడుకుంటున్నట్లుగా తేలింది. ఇందులో దాదాపు 1250ఎకరాల భూమి వ్యవసాయేతర వినియోగంలోనే ఉన్నట్లు పరిశీలనలో తేలింది. కానీ, కొన్నేళ్లుగా ఈ భూములు వ్యవసాయ భూములుగానే యజమానుల పత్రాల్లో నిక్షిప్తమై ఉంది. మార్పులు, చేర్పులు అన్నవే చేయకపోవడంతో రికార్డులు తప్పుల తడకగా మారాయి. పైగా, కొద్దిమంది వ్యక్తులు వ్యవసాయేతర భూమిని వ్యవసాయ భూమిగానే చూపి బ్యాంకుల నుంచి నేటికీ రుణాలు తీసుకుంటుండడం విశేషం. ఈ గ్రామంలోని వందల ఎకరాల భూమిలో నివాసాలు, రోడ్లు వెలిసినా రికార్డుల్లో మాత్రం అవి ఎక్కకపోవడం విడ్డూరం. ఇలాంటి రికార్డుల గందరగోళం ఒక్క గ్రామంలోనే కాదు.., ఎక్కడ చూసినా అదే పరిస్థితి నెలకొనగా భూ రికార్డుల ప్రక్షాళనతో వాస్తవ లెక్కలన్నీ పక్కాగా తేలిపోయాయి.

జిల్లాలో 85వేల ఎకరాల సర్కారు భూమి

జిల్లాలో సర్కారు భూమిపై లెక్కా పత్రం కరువైంది. కనీసం సమాచారం కూడా అందుబాటులో లేకుండాపోయింది. భూ రికార్డుల ప్రక్షాళనతో వీటిపై స్పష్టత ఏర్పడింది. జిల్లా వ్యాప్తంగా గతంలో అందుబాటులో ఉన్న లెక్కల ప్రకారం కేవలం 50వేల ఎకరాలలోపే భూమి ఉండగా, భూ రికార్డుల ప్రక్షాళనతో సర్కారు ఆస్తులు రెట్టింపయ్యాయి. జిల్లావ్యాప్తంగా వక్ఫ్, అసైన్డ్, అటవీ, ఎస్సారెస్పీ కాల్వలు, ఆర్అండ్బీ, పంచాయతీరాజ్ రోడ్లలో ఉన్న భూములన్నీ కలిపితే ఏకంగా 85,812 ఎకరాలున్నట్లుగా తేలింది. డిసెంబర్ 31 నాటికి ముగిసిన భూ రికార్డుల ప్రక్షాళనతో జిల్లా యంత్రాంగం చేతికి స్పష్టమైన వివరాలు అందాయి. జిల్లాలోని 230 రెవెన్యూ గ్రామాల్లో భూరికార్డుల ప్రక్షాళన జరుగగా, ఇందులో వాస్తవ లెక్కలు బయటకు వచ్చాయి.

భూ రికార్డుల ప్రక్షాళన వందశాతం పూర్తయింది
ఎం హరిత, జిల్లా సంయుక్త కలెక్టర్

జిల్లాలో భూ రికార్డుల ప్రక్షాళన వందకు వందశాతం పూర్తయింది. వివాదాస్పద భూముల జోలికి వెళ్లకుండా మొదటి విడత కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశాం. రెవెన్యూ యంత్రాంగం కంకణబద్ధులై పని చేశారు. ఇంటింటికీ తిరగడం వల్ల వందల ఎకరాల భూములపై క్లారిటీ వచ్చింది. సర్కారు భూమిపైనా లెక్క తేలింది. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో సేకరించిన పూర్తి వివరాలను కంప్యూటర్లో నిక్షిప్తం చేస్తున్నాం.

రాష్ట్రంలో 3వ స్థానం

ప్రభుత్వ ఆస్తులు అత్యధికంగా కలిగి ఉన్న జిల్లాలతో పోలిస్తే జిల్లా రాష్ట్రంలోనే 3వ స్థానంలో ఉంది. సర్కారు భూములు 85వేల ఎకరాలు దాటడంతో ఈ ఘనతకు అర్హత సాధించింది.

15మండలాల్లో జరిగిన భూరికార్డుల ప్రక్షాళనతో ప్రభుత్వ ఆస్తులపై సమగ్ర వివరాలు గ్రామాలవారీగా వెలుగు చూశా యి. అనేక క్లిష్టమైన సమస్యలకు పరిష్కారం లభించింది. గ్రా మాల్లో కాస్తులో ఉన్న చాలామంది రైతులకు పాస్ పుస్తకాలు, 1బీలో ఉన్న లెక్కలకు క్షేత్రస్థాయి పరిస్థితికి భిన్నంగా ఉండేది. ఈ కార్యక్రమం ద్వారా కబ్జా భూముల సర్వే నంబర్లు సరిపోల్చడంతో రైతులెందరికో చిక్కుముడులు వీడిపోయాయి. దీంతో చాలామంది ఊపిరి పీల్చుకోగా.., రూపాయి ఖర్చు లేకుండానే 1బీలు రావడంపై రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

తేలిన అక్రమ బాగోతాలు

భూరికార్డుల ప్రక్షాళనతో కబ్జాదారుల లీలలు సైతం బయటపడ్డాయి. నల్లబెల్లి మండలంలో ఓ వ్యక్తి ప్రభుత్వ కుంటలను కబ్జా చేసినట్లుగా రెవెన్యూ అధికారుల క్షేత్రస్థాయి పరిశీలనలో తేలింది. దీంతో ఆ కుంటలను తిరిగి సర్కారు ఆధీనంలోకి తీసుకున్నారు. మరికొంతమంది వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చుకుని రికార్డుల్లో మాత్రం అదేమొత్తంలో భూమిని చూపించుకుంటూ వ్యవసాయ రుణాలు పొందినట్లు అక్రమాలు బయట పడ్డాయి. శాయంపేట మండలంలోనూ మైనింగ్ అనుమతుల పేరిట పరిధి దాటి మరీ దోపిడీ చేస్తున్న వైనం రికార్డుల ప్రక్షాళనలో బయట పడింది. భూ రికార్డుల ప్రక్షాళన ద్వారా ఇలాంటి తప్పుడు లెక్కలెన్నో బయటపడడంతోపాటు సర్కారు భూమి పై లెక్క తేలింది.



బతుకమ్మలు, బోనాలతో మహిళలు





పల్లె ప్రగతి యాత్రలో కోలాటం వేస్తున్న మహిళలు, డప్పు చప్పుళ్లతో డ్యాన్స్ చేస్తున్న యువకులు

పల్లెల్లో గులాబీ జోరు

- సర్వాపురం గ్రామంలో కొనసాగిన పల్లెప్రగతి యాత్ర
- పల్లెలను అభివృద్ధి బాట పట్టించేందుకే..
- నిరుపేదలకు అందుతున్న అభివృద్ధి ఫలాలు
- కుటీర పరిశ్రమల ఏర్పాటుకు సహకారం
- సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట రూరల్: పల్లెప్రగతి యాత్ర నర్సంపేట డివిజన్లో జోరుగా సాగుతోంది. సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజలు నీరాజనం పలుకుతున్నారు. రెండో విడత ప్రగతియాత్ర సోమవారం రాత్రి 11గంటలకు నర్సంపేట పట్టణంలోని సర్వాపురానికి చేరుకుంది. మంగళవారం తెల్లవారుజామున సర్వాపురంలోని జయలక్ష్మీ సెంటర్ నుంచి మొదలైన యాత్రకు మహిళలు మంగళహారతులు, బతుకమ్మలు, బోనాలు, కోలాటాలతో ఘనస్వాగతం పలికారు. 5వ వార్డులోని వడ్డెర కాలనీ, ఇందిరమ్మకాలనీ, ఎస్సీ కాలనీ, 6వ వార్డులోని సర్వాపురం ఎస్బీహెచ్ బ్యాంక్ కాలనీ, పెద్దమ్మ గుడి, 7వ వార్డులోని ఎస్సీ కాలనీ మీదుగా ముదిరాజ్ సంఘం వరకు యాత్ర కొనసాగింది. తొలుత పెద్ది మహంకాళి దేవాలయం, హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

రూ. కోటి నిధులు మంజూరు

ఆయా వార్డుల్లో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు మంగళవారం పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక నిధులు మంజూరు చేశారు. మూడు వార్డుల్లో పద్మశాలి, మహిళా సంఘం, ముదిరాజ్ సంఘం కమ్యూనిటీహాల్ నిర్మాణాలకు భూమిపూజ చేశారు. 6, 7వ వార్డుల్లోని ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించారు. సమస్యల్ని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రధాన వీధుల్లో ఏర్పాటు చేసిన పార్టీ జెండాలను ఆవిష్కరించారు. రూ. కోటి రూపాయలతో సర్వాపురాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు.

టీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో మంగళవారం పలుకుల సంఘాల సభ్యులు టీఆర్ఎస్‌లో చేరారు. పట్టణంలోని సర్వాపురం గ్రామానికి చెందిన 5, 6,7వార్డుల నుంచి సుమారు 240మంది నాయకులు పెద్ది సమక్షంలో పార్టీలో చేరారు. 2,3వార్డులకు చెందిన వందమంది యువకులు పట్టణ అధ్యక్షుడు నాయిని నర్సయ్య ఆధ్వర్యంలో పెద్ది సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. కూసుంభ నిరంజన్, గద్దె శ్రీను, బొల్లా నరేశ్, కొల్లాపురం రాజేశ్, గడ్డం రాజశేఖర్, రంజిత్‌తోపాటు మరో వందమంది పార్టీలో చేరారు.

సర్వాపురాన్ని అభివృద్ధి చేస్తా..: పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట నగర పంచాయతీలో గతంలో విలీనమైన సర్వాపురం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం సర్వాపురంలోని 5, 6, 7వ వార్డుల్లో వేర్వేరుగా నిర్వహించిన సమావేశాల్లో జరిగిన పెద్ది మాట్లాడుతూ.. పల్లెలను ప్రగతి బాట పట్టించేందుకే పల్లెప్రగతి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజలు టీఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వకపోయినప్పటికీ, నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. నర్సంపేట పట్టణంలోని సర్వాపురం గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. కుటీర పరిశ్రమల ఏర్పాటుకు మహిళలు ముందుకొస్తే ఆర్థిక సహకారం అందిస్తానని తెలిపారు. సర్వాపురం గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ వార్డులు చాలా వరకు అభివృద్ధిలో వెనకబడి ఉన్నాయని, రానున్న ఆరు నెలల్లో ప్రత్యేకంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామన్నారు. ఈ ప్రాంత రైతులు పాకాల చెరువుపైనే ఆధారపడి ఉన్నారని, పాకాలకు గోదావరి నీళ్లు తీసుకొచ్చి రెండు పంటలకు సాగు నీరు అందిస్తానని స్పష్టం చేశారు. మూడో విడత పల్లెప్రగతి కంటే ముందే మైనార్టీలు, ఆర్థికంగా వెనకబడిన వారికి లక్ష రూపాయల వరకు వ్యక్తి గత రుణాలు అందిస్తామన్నారు. రాష్ట్రంలో అధికంగా అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా నర్సంపేటను తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని 24గంటల విద్యుత్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్, వైస్ చైర్మన్ మునిగాల పద్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్లు పుట్టపాక కుమారస్వామి, గంప రాజేశ్వర్‌గౌడ్, నాయకులు వెంకటరెడ్డి, కామగోని శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, రాణాప్రతాప్‌రెడ్డి, కిషన్, శ్రీనివాస్, రమాదేవి, అరుణ, ఎంపీ రామారావు, శ్రీనివాస్, రజిత, నర్సయ్య, ప్రకాశ్, నగేశ్ ఇతర మండలాల నాయకులు పాల్గొన్నారు.



సర్వాపురంలో పర్యటిస్తున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి



వృద్ధురాలితో మాట్లాడుతున్న పెద్ది



బతుకమ్మ ఎత్తుకున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00

ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00

విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

ప్రతిమా - కరీంనగర్

దేవి - జనగాం

రామకృష్ణ - షాద్‌నగర్

నట్‌రాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా

రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా

వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా

తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా

విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా

తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా

వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా

సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా

సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా

పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్


PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00	PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00	విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM	Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00	ASIAN రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40	BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM	ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM	Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM	ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30	BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM	Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45	ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM	తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM	Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10	Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15	ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM	ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20	TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM	ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM	MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM	ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50				GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
				ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15	పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15	భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30	గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15	సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM	వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15	గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15	లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00	శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00	జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00		జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

రూరల్ ఎంప్లాయ్‌మెంట్ ఇన్‌చార్జి ఆఫీసర్‌గా మల్లయ్య



పోచమ్మమైదాన్, జనవరి 02: వరంగల్ ములుగు రోడ్డులోని ప్రభుత్వ ఐటీఐ క్యాంపస్‌లో గల రూరల్ ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయ ఇన్‌చార్జిగా ఎం మల్లయ్యను నియమించారు. ఈ మేరకు ఉన్నతాధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు పనిచేసిన రూరల్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ నిరుపమ తూర్పుగోదావరి జిల్లా కాకినాడకు బదిలీ ఆ య్యారు. దీంతో ఈ స్థానంలో మల్లయ్యను ఇన్‌చార్జిగా నియమించారు. ప్రస్తుతం ఆయన వరంగల్ అర్బన్ జిల్లా ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్‌గా విధు లు నిర్వహిస్తున్నారు.





ఇక 'స్వచ్ఛ' మేడారం...



మేడారం సమ్మక్కసారలమ్మ మహాజాతర నిర్వహణలో పంచాయతీ శాఖ ఈసారి కొత్తగా మూడు ప్రయోగాలు అమల్లోకి తేవాలని నిర్ణయించింది. వీటిలో మొదటిది మహాజాతర జరిగే మేడారం పరిసరాల్లోని రహదారులపై దుమ్ము లేవకుండా వాటర్ ట్యాంకర్లు ఉపయోగించటం. రెండోది అమ్మవార్ల దర్శనం కోసం మేడారం సందర్శించే భక్తులకు దుర్వాసన రాకుండా బయోబ్యాక్ స్ప్రే చేయటం. మూడోది జాతర పరిసరాల్లో పెద్ద సంఖ్యలో తాత్కాలిక చెత్తసేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయటం. గతంలో ఎప్పుడూ లేని విధంగా జాతర చరిత్రలో తొలిసారి ఈ మూడు కార్యక్రమాలను రూపొందించినట్లు జిల్లా పంచాయతీ అధికారి వీ చంద్రమౌళి వెల్లడించారు. తాడ్వాయి మండలంలోని మేడారంలో 31 నుంచి ఫిబ్రవరి 4వ తేదీ వరకు సమ్మక్కసారలమ్మ మహాజాతర జరగనున్న విషయం తెలిసిందే. కోటి మందికి పైగా భక్తులు మేడారానికి వస్తారని అధికారులు భావిస్తున్న దృష్ట్యా మహాజాతరలో పంచాయతీ శాఖ కీలకపాత్ర పోషించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మేడారం మహాజాతర నిర్వహణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శానిటేషన్ నిర్వహణ కోసం రూపొందించిన ప్రణాళిక, చేపట్టిన చర్యలపై డీపీవో చంద్రమౌళి 'నమస్తే తెలంగాణ' ఇంటర్వ్యూలో మాట్లాడారు.

(జయశంకర్ జిల్లా ప్రతినిధి-నమస్తే తెలంగాణ)

- శానిటేషన్‌కు కొత్త ప్రయోగాలు...
- దుమ్ము లేవకుండా వాటర్ ట్యాంకర్లు
- దుర్వాసన రాకుండా బయోబ్యాక్ స్ప్రే
- కొత్తగా శానిటేషన్ భవన్
- 'నమస్తే తెలంగాణ'తో డీపీవో చంద్రమౌళి



నమస్తే తెలంగాణ: అమ్మవార్లను దర్శించుకోవటానికి మేడారం వచ్చే భక్తులు జాతరలో దుమ్ము లేస్తుండటం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో జాతరలో దుమ్ము లేవకుండా ఈసారి చర్యలేమైనా తీసుకుంటున్నారా?

డీపీవో : గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈసారి జాతరలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. దుమ్ము లేవకుండా వాటర్ ట్యాంకర్లు ఉపయోగించాలని నిర్ణయించాం. మేడారంలోని అమ్మవార్ల గద్దెల ప్రాంగణం నుంచి మేడారం, చిలుకలగుట్ట, జంపన్నవాగు, నార్లాపూర్, రెడ్డిగూడెం, ఇంగ్లీష్‌మీడియం రెసిడెన్షియల్ వెళ్లే రహదారుల్లో దుమ్ము లేవకుండా ట్యాంకర్ల ద్వారా నీరు చల్లే ఏర్పాట్లు చేపట్టాం. భక్తులు రహదారుల మీదుగా కాలినడకన వెళ్తున్న సమయంలో ఎక్కువగా దుమ్ము లేస్తుంది. రహదారులపై భక్తుల రద్దీ తక్కువగా ఉన్న వేళలను గుర్తించి వాటర్ ట్యాంకర్ల ద్వారా నీరు చల్లుతాం. ప్రధానంగా తెల్లవారుజామున 2నుంచి 5గంటల లోపు అన్ని రహదారులపై నీరు చల్లటం పూర్తిచేస్తాం.

నమస్తే తెలంగాణ: జాతరలో భక్తులకు దుర్వాసన రాకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

డీపీవో : అమ్మవార్ల దర్శనం కోసం మేడారం వచ్చిన భక్తులు కోళ్లు, గొర్రెలు, మేకలను కట్ చేసిన తర్వాత వ్యర్థాలను అక్కడే పడేస్తుండటం వల్ల కుళ్లిన వాసన వస్తుంది. భక్తులు కొందరు తాము తినగా మిగిలిన మటన్, చికెన్ వంటివి కూడా అక్కడే పడేస్తున్నారు. అయితే వ్యర్థాలు కుళ్లినా వాసన రాకుండా ఉండేలా సహజంగా కుళ్లిపోయేలా ఈసారి బయోబ్యాక్ అనేది స్ప్రే చేయాలని నిర్ణయించాం. భక్తులు కోళ్లు, మేకలు, గొర్రెలను కోసి వ్యర్థాలు ఎక్కడైతే పడేస్తారో అలాంటి ప్రదేశాలను గుర్తించి బయోబ్యాక్‌ను స్ప్రే చేస్తాం. ఇప్పటికే ప్రయోగాత్మకంగా కొద్ది రోజుల నుంచి భూపాలపల్లి, ఏటూరునాగారం, పస్రా, ములుగు పట్టణంలో కొన్ని ప్రదేశాలను గుర్తించి బయోబ్యాక్ స్ప్రే చేశాం. ఈ స్ప్రే వల్ల వ్యర్థాలు వాసన రాకుండా నేచురల్‌గా కుళ్లిపోతాయి. ట్రయల్ సక్సెస్ కావటంతో జాతరలో బయోబ్యాక్ స్ప్రే చేసేందుకు ప్రణాళిక రూపొందించాం.

నమస్తే తెలంగాణ: శానిటేషన్ నిర్వహణ కోసం ఎన్ని సెక్టార్లు గుర్తించారు? ఎంత మంది సిబ్బంది పనిచేస్తారు?

డీపీవో : గతంలో ప్రతీ జాతర సందర్భంగా 40 నుంచి 50 సెక్టార్లు గుర్తించి శానిటేషన్ నిర్వహించడం జరిగింది. ఈసారి ప్రత్యేకంగా 78సెక్టార్లు గుర్తించాం. వీటిని రెండు జోన్‌లుగా విభజించాం. జోన్‌కు ఒకటి చొప్పున రెండు శానిటేషన్ క్యాంపులు ఏర్పాటు చేస్తాం. ఎక్కడి సిబ్బంది అక్కడే విధులు నిర్వహిస్తారు. 78 సెక్టార్లలో మూడువేల మంది లేబర్, 400మంది అధికారులు విధులు నిర్వహిస్తారు. మూడు వేల మంది లేబర్‌లో రెండు వేల మంది రాజమండ్రి నుంచి వస్తుండగా మన తెలంగాణ నుంచి తొలిసారి వెయ్యి మంది జాతర విధుల్లో పాల్గొంటున్నారు. ఈ వెయ్యి మందిలో జిల్లాకు చెందిన యువకులు, మహిళలే ఎక్కువ మంది ఉన్నారు. ప్రతీ సెక్టార్‌లో ఇద్దరు సూపర్‌వైజర్లు షిఫ్ట్ పద్ధతిన విధులు నిర్వహిస్తారు. లేబర్ కూడా షిఫ్ట్ విధానంపైనే పనిచేస్తారు. సూపర్‌వైజర్లు, లేబర్‌కు రాత్రివేళ కూడా పనిచేయటానికి టార్చిలైట్లు అందజేస్తాం.

నమస్తే తెలంగాణ: జాతర విధుల కోసం పంచాయతీ శాఖ తరుపున మేడారం వచ్చే అధికారులు, సిబ్బందికి వసతి ఎక్కడ కల్పిస్తారు?

డీపీవో : మేడారంలో కొత్తగా శానిటేషన్ భవన్ నిర్మిస్తున్నాం. ప్రత్యేకంగా మహాజాతరలో శానిటేషన్ విధుల కోసం మేడారం వచ్చే అధికారులు, సిబ్బంది భోజనం చేసి విశ్రాంతి తీసుకోవటానికి ఈ భవన్ నిర్మాణం చేపట్టాం. ఇది పూర్తికావొచ్చింది. ఒకేసారి 250మంది భోజనం చేసి విశ్రాంతి తీసుకునేలా నిర్మిస్తున్నాం. గతంలో జాతర విధులకు వచ్చిన పంచాయతీ అధికారులు, సిబ్బందికి తాత్కాలిక వసతులు ఉండేవి. ఈసారి జాతర కోసం కొత్త శానిటేషన్ భవన్ నిర్మాణం జరుగుతుండటం విశేషం. జాతర శానిటేషన్ పనుల కోసం ఇక నుంచి ఎక్కువగా తెలంగాణలోని యువకులు, మహిళలను గుర్తించి ప్రోత్సహిస్తాం. జాతరలో పనిచేసే కూలీలకు షిఫ్ట్‌కు రూ.350 నుంచి రూ.400ల వరకు కూలీ డబ్బులుడబ్బులు చెల్లిస్తాం. స్థానికులు కూడా కూలీలుగా పనిచేయటానికి ఆసక్తి కనబరుస్తున్నారు.

నమస్తే తెలంగాణ: జాతర జరిగే మేడారం పరిసరాల్లో చెత్త సేకరణ కోసం తీసుకోబోతున్న చర్యలేమిటి?

డీపీవో : గతంలో పంచాయతీ సిబ్బంది జాతరలో చెత్త ఏరి డంపింగ్ యార్డుకు తరలించటం జరిగేది. ఈసారి అలా కాకుండా భక్తజనం ఉండే ప్రదేశాలు, నివాసాలు, హోటళ్లను గుర్తించి జాతర పరిసరాల్లో 40 నుంచి 50వరకు తాత్కాలిక చెత్త సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. ఎన్‌క్లోజర్ ఏర్పాటు చేసి చెత్త సేకరణ కేంద్రం అని భక్తులకు తెలిసేలా ఫ్లెక్సీలు కూడా పెడతాం. జాతరలో వివిధ దుకాణాలు ఏర్పాటు చేస్తున్న వ్యాపారులందరికి లైసెన్సులతో పాటు తాత్కాలిక చెత్త సేకరణ కేంద్రాలకు సంబంధించిన వివరాలతో కూడిన కరపత్రాలను కూడా అందజేస్తున్నాం. కరపత్రాల్లో పూర్తి వివరాలను పొందుపరిచాం. ఇప్పటికే మేడారం వద్ద ఐదు చోట్ల తాత్కాలిక చెత్త సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేశాం. ప్రతీ కేంద్రం వద్ద పంచాయతీ శాఖ నుంచి సిబ్బందిలో ఒకరు నిరంతరం నిఘా విధులు నిర్వహిస్తారు.

మేడారంలో పర్యటించిన డీపీవో

తాడ్వాయి, జనవరి02: మేడారం జాతర పరిసరాలతో పాటు డీపీవో కార్యాలయ నిర్మాణ పనులను మంగళవారం డీపీవో చంద్రమౌళి పరిశీలించారు. మొదటగా డీపీవో కార్యాలయ పనులను పరిశీలించారు. అనంతరం గద్దెల పరిసరాల్లో పారిశుద్ధ్య సిబ్బంది చేపడుతున్న పనులను పరిశీలించారు. అక్కడి నుంచి స్నానఘట్టాల వద్దకు చేరుకొని పరిశీలించారు. జాతర పరిసరాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు నిర్వహించాలనిఆయన వెంట గిరిజన సంక్షేమశాఖ డీఈ మధుకర్, పంచాయతీ కార్యదర్శి సుబానోద్దీన్ పాల్గొన్నారు.



డీపీవో కార్యాలయ భవనాన్ని పరిశీలిస్తున్న చంద్రమౌళి

జాతీయ పండుగగా గుర్తించాలి

- మంత్రి ఐకే రెడ్డి నేతృత్వంలో ఢిల్లీకి బృందం
- కేంద్ర గిరిజన సంక్షేమ మంత్రికి వినతి



వినతిని పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి జూయెల్ ఓరాం

(జయశంకర్ జిల్లా ప్రతినిధి-నమస్తే తెలంగాణ) : మేడారం సమ్మక్కసారలమ్మ మహాజాతరను జాతీయ పండుగగా గుర్తించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి జూయేల్ ఓరాంను కోరారు. మంగళవారం ఢిల్లీలోని కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి జూయెల్ ఓరాం నివాసంలో ఆయన్ను మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి వేణుగోపాలచారి, ఆదిలాబాద్, మహబూబాబాద్, ఖమ్మం పార్లమెంటు సభ్యులు నగేశ్, సీతారాంనాయక్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మంత్రి వెంట ఉన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన కుంభమేళాగా పేరున్న మేడారం సమ్మక్కసారలమ్మ మహాజాతరను జాతీయ పండుగగా గుర్తించాలని కోరుతూ కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేశారు. అనంతరం మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిందని గుర్తు చేశారు. రెండేళ్లకు ఒకసారి జరిగే మేడారం జాతరకు రాష్ట్ర ప్రభుత్వం తొలి సంవత్సరం రూ.180కోట్లు మంజూరు చేసిందని, ఈ సంవత్సరం రూ.80కోట్లు మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరిగే మేడారం జాతరకు వివిధ ప్రాంతాల నుంచి దాదాపు కోటి మంది పాల్గొనవచ్చని భావిస్తున్నట్లు చెప్పారు. మేడారం జాతర జరిగే స్థలానికి నాలుగు లైన్ల రోడ్లు, మౌలిక వసతులు, పరిశుభ్రత సంబంధించి అన్ని నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. ఉత్తర భారత దేశంలో ఘనంగా జరుపుకునే వనజ్ ఉత్సవాలను కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గుర్తించిందని, అలాగే తెలంగాణలో ఘనంగా జరుపుకునే మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని అన్నారు. పార్లమెంటు సభ్యులు నగేశ్, సీతారాంనాయక్ మాట్లాడుతూ...మేడారం జాతరను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని చెప్పారు.

వనదేవతలకు మొక్కులు



అమ్మవార్లను దర్శించుకుంటున్న భక్తులు

తాడ్వాయి, ఫిబ్రవరి02: ఆదివాసీ గిరిజన దైవాలు మేడారం సమ్మక్క-సారలమ్మలను దర్శించుకునేందుకు మంగళవారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి అక్కడే అమ్మవార్లకు తలనీలాలు సమర్పించారు. వాగు ఒడ్డున గల జంపన్న చెట్టుకు పూజలు నిర్వహించిన అనంతరం గద్దెల వద్దకు చేరుకొని పసుపు, కుంకుమ, బెల్లం, నూతన వస్త్రాలు, పూలు, పండ్లు సమర్పించి గిరిజన సంప్రదాయ పద్ధతుల్లో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మొక్కులు చెల్లించిన అనంతరం కోళ్లను, మేకలను అమ్మవార్లకు సమర్పించి గద్దెల పరిసరాలతో పాటు చిలుకలగుట్ట, శివరాంసాగర్, జంపన్నవాగు తదితర ప్రాంతాల్లో వంటలు చేసుకొని కుటుంబ సమేతంగా విందు భోజనాలు చేశారు.

కన్నెపల్లి రోడ్డుకు మరమ్మతులు

తాడ్వాయి: సారలమ్మ దేవత కొలువైన కన్నెపల్లి రోడ్డుకు మోక్షం లభించింది. మేడారం సమ్మక్క-సారలమ్మల మహాజాతరలో అభివృద్ధి పనుల కోసం నివేదికలు తయారు చేసినా కన్నెపల్లి రోడ్డుకు మరమ్మతులు చేసేందుకు అధికారులు నిధులు కేటాయించకపోవడంతో ప్రస్తుతం ఉన్న సీసీ రోడ్డు కంకర తేలి అధ్వానంగా మారింది. సారలమ్మ పూజారులు కాక సారయ్య, కిరణ్ పలుమార్లు కలెక్టర్, ఐటీడీఏ పీవో, ములుగు సబ్ కలెక్టర్‌ల దృష్టికి తీసుకెళ్లారు. సారలమ్మ దేవతను తీసుకువచ్చే క్రమంలో పూజారులు చెప్పులు లేకుండా తీసుకువస్తారని, ఆసమయంలో కాళ్లకు గాయాలయ్యే అవకాశం ఉన్నదని, రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరగా స్పందించి వారు పీఆర్ శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.15లక్షలు కేటాయించారు. సీసీ రోడ్డును బీటీ రోడ్డుగా మార్చేందుకు చేపట్టిన పనులను డీఈ శంకర్ ప్రారంభించారు.

వేగ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

పరకాల చుట్టు రహదారులపై

రేడియం డ్రమ్ముల ఏర్పాటు

పోలీసు ఉన్నతాధికారుల ఆదేశంతో ఏర్పాటు



రేడియం ఏర్పాటును పరిశీలిస్తున్న ఏసీపీ సుధీంద్ర

పరకాల, నమస్తే తెలంగాణ : పరకాల పోలీసులు వాహనదారుల వేగ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ మేరకు ఉన్నతాధికారుల ఆదేశాలతో ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి పరకాలకు చుట్టూ ఉన్న రహదారులపై రేడియం డ్రమ్ములను ఏర్పాటు చేయించారు. మూడు జిల్లాలకు సంబంధించిన వాహనాలన్నీ పరకాల మీదుగా వెళ్తుంటాయి. దీంతో రహదారులన్నీ రద్దీగా ఉండడం, వాహనాల వేగనియంత్రణ కొరవడడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిని నియంత్రించడంతోపాటు బాటసారుల ప్రాణాలను రక్షించాలనే సంకల్పంతో అధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. పరకాల నుంచి భూపాలపల్లి, మహదేవ్‌పూర్ వెళ్లే రహదారిపై చలివాగు వరకు, అంబేద్కర్ సెంటర్ నుంచి సాయి బాబా ఆలయం వరకు, బస్టాండ్ నుంచి వెల్లంపల్లి రోడ్డు–నడికూడ వరకు ఉన్న ప్రధాన రహదారులు ఆక్సిడెంట్ జోన్లుగా గుర్తించారు. అక్కడి పరిస్థితిని అంచనా వేశారు. అన్నిచోట్లా రేడియం స్టిక్కర్లతో కూడిన డ్రమ్ములను తయారుచేయించి వేగ నియంత్రణకు రోడ్లపై ఏర్పాటు చేశారు. వీటి ఏర్పాటు వల్ల వాహనాల వేగం తగ్గి ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంటుందని ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. వాహనదారులుదకులు ఎట్టి పరిస్థితుల్లో రేడియం డ్రమ్ముల వద్ద వాహనాలను పూర్తి నెమ్మది చేసుకోవాల్సిన ఏర్పడుతుందన్నారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు.


యంత్రాలను పరిశీలిస్తున్న ఏవో దయాకర్

ఈ-పాస్ యంత్రాలతోనే ఎరువులు విక్రయించాలి: ఏవో

దుగ్గొండి, జనవరి 02 : ఈ–పాస్ యంత్రాలతోనే రైతులకు ఎరువులు విక్రయించాలని దుగ్గొండి మండల వ్యవసాయాధికారి చిలువేరు దయాకర్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో ఏర్పాటు చేసిన ఈ–పాస్ యంత్రాలను ఆయన స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఈ–పాస్ యంత్రాలతోనే ఎరువులను కొనుగోలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో దుగ్గొండి సర్పంచ్ ఆరెల్లి చందనా నరేందర్, ఉపసర్పంచ్ బొటికె అనసూర్య సంజీవ, ఏఈవోలు కిశోర్‌కుమార్, ఉర్మిళ, విశ్వశాంతి మధు తదితరులు పాల్గొన్నారు.


ప్రవీణ్‌కుమార్‌ను కలిసిన పార్ట్‌టైం ఉద్యోగులు

పార్ట్‌టైం, గెస్ట్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

ఖానాపురం : గిరిజన సంక్షేమ గురుకుల, కళాశాలల్లో పనిచేస్తున్న పార్ట్‌టైం, గెస్ట్ టీచర్లను క్రమబద్ధీకరించాలని ఆ సంఘం బాధ్యులు సోమవారం గురుకులాల రాష్ట్ర కార్యదర్శి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను హైదరాబాద్‌లో కలిసి విన్నవించారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడు ఉపేందర్ మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తూ ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరారు. దీంతో స్పందించిన ప్రవీణ్‌కుమార్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రవీణ్‌కుమార్‌ను కలిసిన వారిలో రాజ్‌కుమార్, వీరన్న, రాజు ఉన్నారు.

మేర కులస్తులకు రూ.2500 పింఛన్ అందించాలి

నర్సంపేట రూరల్ : 50 ఏళ్లు నిండిన మేర కులస్తులకు రూ.2500ల పింఛన్ అందించి ఆదుకోవాలని తెలంగాణ మేర హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యర్శులు మాడిశెట్టి రవీందర్, రామగిరి యాదగిరిస్వామి, కోశాధికారి పాడిశెట్టి గణేశ్ కోరారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కులస్తులకు మేర ఫెడరేషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. రూ.5లక్షలు బీసీ కార్పొరేషన్ రుణాలందించాలన్నారు. జిల్లాలో నిర్మించే టెక్స్‌టైల్ పార్కులో వృత్తి పరంగా 50 శాతం ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో కులస్తులు గట్ల రవి, చంద్రశేఖర్, గుంటి అంజయ్య, చల్లా మోహన్‌రావు, సోమ వెంకన్న, రవీందర్, కృష్ణ, శ్రీనివాస్, రాజేందర్, కనకయ్య తదితరులున్నారు.


పెద్దికి వినతి పత్రం అందజేస్తున్న మేర సంఘం కులస్తులు

సమాజ సేవలో భాగస్వాములు కావాలి


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎస్సై నవీన్‌కుమార్

నెక్కొండ, జనవరి 02 : కార్మికులు సమాజ సేవలో భాగస్వాములు కావాలని నెక్కొండ ఎస్సై నవీన్‌కుమార్ అన్నారు. మోటార్ రివైండింగ్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2018 క్యాలెండర్ మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులు సంఘం సమస్యలను పరిష్కరించ కోవడంతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలనునిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ రివైండింగ్ అసోషియేషన్ మండల అధ్యక్షుడు రాపాక వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వర్లు, కోశాధికారి మాదాసు సారంగం, బొమ్మనపల్లి జయప్రకాశ్ పాల్గొన్నారు.

ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

నర్సంపేట రూరల్ : ఏడుగురు పేకాటరాయుళ్లను మంగళవారం అరెస్టు చేసినట్లు నర్సంపేట టౌన్ సీఐ దేవేందర్‌రెడ్డి తెలిపారు. ఆయన కథనం ప్రకారం రాజుపేట గ్రామ శివారులో కొందరు పేకాట ఆడుతున్నట్లు మాచారం వచ్చిందన్నారు. ఈ మేరకు స్థావరాలపై దాడులు నిర్వహించామన్నారు.దాడులో రెండు గ్రామాలకు చెందిన ఏడుగురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరి నుంచి రూ.39 వేల 280 నగదుతో పాటు 5 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం

దుగ్గొండి, జనవరి 02 : యంగ్ ఫర్ ఇండియా–రన్ ఫర్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని మందపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి మంగళవారం ఆర్థికసాయం అందజేశారు. సంస్థ వ్యవస్థాపకుడు బానోతు రేవంత్ గ్రామానికి చెందిన నూకారపు జంపయ్యకు రూ.3000 ఆర్థికసాయం సమకూర్చగా సర్పంచ్ లింగాల రమేశ్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. నిరుపేదలకు సహాయం చేసి ఆదుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు వినోదకుమార్, బాలవికాస ప్రతినిధులు గోర్కటి రాజ్‌కుమార్, బోడ లింగమూర్తి, సభ్యులు సాయి, వెంకన్న, రాకేశ్, యాకూబ్, వీరనప్ప, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్థికసాయం అందజేస్తున్న సంస్థ సభ్యులు


ఆశ్రమ నిర్వాహకులకు ఆర్థిసాయం అందజేస్తున్న పాఠశాల సిబ్బంది

అనాథాశ్రమానికి ఆర్థికసాయం అందజేత

చెన్నారావుపేట : అనాథశ్రమానికి జల్లి గ్రామంలోని వాణినికేతన్ పాఠశాల కరస్పాండెంట్ కుర్ర బాబు,హెచ్‌ఎం రవీందర్ మంగళవారం ఆర్థికసాయం అందించారు. పాఠశాల విద్యార్థులు రూ. 6వేల 516 రూపాయలను వసూలు చేయగా ఆ మొత్తాన్ని నర్సంపేట రాజరాజేశ్వరి అనాథఆశ్రమ విద్యార్థులకు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు వీరస్వామి, భిక్షపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పరకాల: కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు



నర్సంపేట: సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఉద్యోగులు

కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

పరకాల/నర్సంపేట, నమస్తే తెలంగాణ : విద్యుత్ ఉద్యోగులు మంగళవారం సీఎం కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. విద్యుత్ శాఖ పరకాల సబ్-డివిజన్ కార్యాలయంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి విద్యుత్ ఉద్యోగులు క్షీరాభిషేకం నిర్వహించారు. నిరంతర ఉచిత నాణ్యమైన విద్యుత్‌ను అందించడంలో విజయం సాధించిన విద్యుత్ ఉద్యోగుల శ్రమను గుర్తించి సీఎం అదనపు ఇంక్రిమెంట్ ప్రకటించడంపై ఉద్యోగులు, సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. సంఘాలకతీతంగా టీఆర్‌వీకేఎస్, హెచ్-58తోపాటుగా అన్ని సంఘాలు ఈ పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో హరిప్రసాద్, ఏడీఈ జగదీశ్వర్, ఏఈ రవికుమార్, ఏఏవో రమేశ్, పాపయ్య, లింగయ్య, రాధాకృష్ణతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

నర్సంపేటలో..

నర్సంపేటలోని డీఈ కార్యాలయంలో సీఎం, కేసీఆర్ ఎంపీ కవిత చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీఆర్‌వీకేఎస్ డివిజన్ అధ్యక్షుడు జీఆర్ సత్యానారాయణ మాట్లాడుతూ.. విద్యుత్ ఉద్యోగుల శ్రమ, పట్టుదలను మెచ్చుకుని సీఎం కేసీఆర్ జనవరి 2018 నుంచి అమలయ్యే విధంగా స్పెషల్ ఇంక్రిమెంట్‌ను ప్రకటించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సీహెచ్ రామ్‌రెడ్డి, ఎం వీరప్రసాద్, ఎన్ నవీన్‌కుమార్, బీ వెంకన్న, కిశోర్, పీ వెంకన్న, టీ ప్రభాకర్‌రావు, బీ రమేశ్, వై కృష్ణమూర్తి, ఎండీ లియాకత్ అలీ, వై జయలక్ష్మి, దివ్యజ్యోతి, కార్మికులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

నాజీతండాకు చేరిన 'పెద్ది'

ఖానాపురం : పల్లెప్రగతి యాత్రలో భాగంగా మంగళవారం రాత్రి సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి మండలంలోని మంగళవారిపేట పంచాయతీ పరిధిలోని నాజీతండాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తండావాసులు తయారు చేసిన జొన్నరొట్టెలను స్థానిక నాయకులతో కలిసి తిన్నారు. పెద్ది వెంట కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వేముపల్లి ప్రకాశ్‌రావు, టీఆర్‌ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు పిల్లల నాగరాజు ఉన్నారు.



జొన్నరొట్టెలు తింటున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రశాంత్ జీవన్ పాటిల్



ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను సన్మానిస్తున్న ఆర్డీవో మహేందర్‌జీ

ప్రశాంత్ జీవన్ పాటిల్‌కు సన్మానం

- మధుర స్మృతులను గుర్తు చేసుకున్న జిల్లా అధికారులు
- హాజరైన సీపీ సుధీర్‌బాబు, కలెక్టర్ ఆమ్రపాలి

వరంగల్ రూరల్ జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ : రూరల్ జిల్లాకు తొలి కలెక్టర్‌గా విధులు నిర్వర్తించి డిసెంబర్ 16న బదిలీపై వెళ్లిన ప్రశాంత్ జీవన్ పాటిల్‌కు జిల్లా యంత్రాంగం ఘనంగా వీడ్కోలు పలికింది. జిల్లాల విభజనకు ముందే చారిత్రక వరంగల్‌కు జేసీగా వచ్చి రూరల్ జిల్లాకు కలెక్టర్‌గా పని చేసిన ప్రశాంత్ జీవన్ పాటిల్ సేవలను పలువురు ఉన్నతాధికారులు కొనియాడారు. ప్రత్యేక పరిస్థితుల్లో కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. పనిలో తనకున్న నిబద్ధతతోనే ప్రశాంత్ జీవన్ పాటిల్‌కు రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపును తీసుకొచ్చిందని సీపీ సుధీర్ బాబు చెప్పారు. అభివృద్ధిలో రూరల్ జిల్లాను ముందంజలో నిలిపారని కలెక్టర్ ఆమ్రపాలి కాటా అన్నారు. జిల్లా కేంద్రం లేకున్నప్పటికీ 15మండలాల్లో సర్కారు పథకాల అమలులో ప్రశాంత్ జీవన్ పాటిల్ చూపిన చొరవను తెలంగాణ గెజిటెడ్ అసోసియేషన్ నేతలు పరిటాల సుబ్బారావు, అన్నమనేని జగన్మోహన్‌రావు కొనియాడారు. టీఎన్జీవో రూరల్ జిల్లా బాధ్యులు సైతం ప్రశాంత్ జీవన్ పాటిల్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. టీజీవో, ట్రెస్సా సంఘాల నేతలు మెచ్చుకున్నారు. హన్మకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయా శాఖలకు చెందిన జిల్లా అధికారులు ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను ఘనంగా సన్మానించారు. గజమాలతో సత్కరించడంతోపాటు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ రూరల్ జేసీ హరిత, వరంగల్ అర్బన్ డీఆర్వో శోభ, రూరల్ డీఆర్వో హరిసింగ్, డీఆర్డీవో శేఖర్ రెడ్డితో పాటు ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఇతర జిల్లా స్థాయి అధికారులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

నేడు నిట్‌లో ఇంటరాక్టివ్ ల్యాబ్ ప్రారంభం

నిట్‌క్యాంపస్ : అధ్యాపకుల్లో బోధనాసామర్థ్యాలను పెంపొందించేందుకు కేంద్రప్రభుత్వం సహకారంతో నిట్‌లో ఏర్పాటు చేసిన ఇంటరాక్టివ్ క్లాస్‌రూమ్, ల్యాబ్‌ను బుధవారం ప్రారంభించనున్నట్లు నిట్ డైరెక్టర్ రమణారావు తెలిపారు. దేశవ్యాప్తంగా నిట్‌లలో బోధనాసామర్థ్యాల పెంపునకు రూ.25కోట్లను కేటాయించగా, నిట్‌కు రూ.1.5కోట్లు వచ్చాయని తెలిపారు. ఆ నిధులతో ఏకకాలంలో 250మందితో సదస్సును నిర్వహించడానికి కావాల్సిన సదుపాయాలను ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఆలస్యంగా నడుస్తున్న రైళ్లు

ఖిలావరంగల్, జనవరి02: ఉత్తర భారతదేశంలో భారీగా కురుస్తున్న పొగమంచు కారణంగా దక్షిణాదికి రావాల్సిన పలురైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. సోమవారం మధ్యాహ్నం వరంగల్‌కు చేరుకోవాల్సిన పాండిచ్చేరి ఎక్స్‌ప్రెస్ 18 గంటల ఆలస్యంగా వరంగల్‌కు మంగళవారం ఉదయం 10గంటలకు చేరుకుంది. సోమవారం రాత్రి 8.50 గంటలకు చేరుకోవాల్సిన తమిళనాడు ఎక్స్‌ప్రెస్ 12 గంటలు ఆలస్యంగా మంగళవారం ఉదయం 9గంటలకు చేరుకుంది. మంగళవారం ఉదయం 7.50 గంటలకు చేరుకోవాల్సిన ఏపీ ఎక్స్‌ప్రెస్ 18 గంటలు ఆలస్యంగా 12.50 గంటలకు, 11 గంటలకు చేరుకోవాల్సిన కేరళ ఎక్స్‌ప్రెస్ 5.30 గంటల ఆలస్యంతో సాయంత్రం 4.30 గంటలకు చేరుకున్నట్లు అధికారులు తెలిపారు.



పాల్గొన్న అధికారులు

